కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శుక్రవారం 28 మార్చి 2025

సంపుటి: 14, సంచిక: 355 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## మేడ్చల్‌కు దిష్టి తగిలింది



మా మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో కలపొద్దు : మల్లారెడ్డి

2



2

## బంగ్లాకు జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు

తాత్కాలిక అధ్యక్షుడు యూనస్‌కు మోడీ లేఖ

## రేవంత్‌ను గెలిపించిందే..
# కేసీఆర్‌ను జైల్లో పెట్టమని

### నేను ఏ సభలు సమావేశానికి వెళ్లినా ప్రజలు అడుగుతున్నారు

- అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేస్తే రూ. 500 ఫైన్ వేస్తారు
- కానీ, ఎంపీగా ఉన్న నన్ను చర్లపల్లి జైలుకు పంపారు
- నేను తలచుకుంటే జైల్లోనే కేసీఆర్ కుటుంబం
- నాపై కక్షతో బిడ్డ పెళ్లికి బెయిల్‌పై వచ్చేలా జైల్లో పెట్టారు
- ప్రాజెక్టుల కోసం పేదల భూములు తీసుకున్న కేసీఆర్
- వాళ్ల బంధువుల భూములు మాత్రం తప్పించారు
- ప్రాజెక్టు వద్ద భూములు, ఫామ్‌హౌజ్‌లు ఎవరికి ఉన్నాయి
- కాంగ్రెస్ సభ్యులు లేకుండా నిజనిర్ధారణ కమిటీ వేద్దామా
- కేటీఆర్ కక్షసాధింపు వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఆగ్రహం



మేము 15 నెలల్లో రూ.1.58 లక్షల కోట్ల అప్పు చేశాం

కొత్తగా చేసిన అప్పులో రూ.1.53 లక్షల కోట్లు- పాత అప్పులకే చెల్లించాం

**హైదరాబాద్ మార్చి 27(నిఘా న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో వాడి వేడిగా చర్చ పరస్పర విమర్శలకు దారితీసింది. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా మునుపెన్నడూ లేని స్థాయిలో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల తూటాలు పేలాయి. సీఎం రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య పరస్పర విమర్శలు చోటుచేసుకున్నాయి. తొలుత మాట్లాడిన కేటీఆర్, ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం తీవ్రంగా స్పందించారు. కేటీఆర్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కక్ష సాధింపులకు పాల్పడితే కేటీఆర్ కుటుంబం అంతా జైల్లోనే ఉండేదన్నారు. కక్ష సాధింపు చర్యలు చేపట్టాల్సిన అవసరం తమకు లేదని దేవుడు, ప్రజలు అన్నీ ..మిగతా 2లో



## బూతు పిత రేవంత్

తులం బంగారం హామీపై అత్త కోడళ్ళకు పంచాయితీ పెట్టిన కాంగ్రెస్ ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చలో కేటీఆర్

ఐఆర్ అంటే ఇప్పట్లో రాదు. డీఏ అంటే దయచేసి అడగొద్దు, పీఆర్సీ అంటే పనికి రాని చర్చలు అనుకుంటున్న ఉద్యోగులు

2



## పునరావాసం పూర్తయ్యాకే...
# పోలవరం నీళ్లు వదిలి పెడతాం

పోలవరం నిధులను దారి మళ్లించిన జగన్ ప్రభుత్వం

టీడీపీ ప్రభుత్వం కొనసాగివుంటే 2020 కల్లా ప్రాజెక్టు పూర్తయ్యేది

ప్రాజెక్ట్ పనులపై సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే

**పోలవరం మార్చి 27(నిఘా న్యూస్):** గత జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పోలవరం నిర్మాణంలో తీవ్ర జాప్యం జరిగిందని సీఎం చంద్రబాబు అన్నారు. 2019లో తిరిగి టిడిపి అధికారంలోకి వచ్చివుంటే ఈ పాటికి ప్రాజెక్ట్ పూర్తయ్యేదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంకి ఏపీ సీఎం చంద్రబాబు చేరుకుని ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టు పనులను పరిశీలించారు. అనంతరం పోలవరం నిర్వాసితులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలో 33సార్లు పోలవరం వచ్చి ప్రాజెక్టు పూర్తి చేయడం, పునరావాస కల్పనపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. కానీ, పోలవరం నిర్వాసితులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. నిర్వాసితులకు రూ. 10 లక్షలు ఇస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చి మాట తప్పింది. టీడీపీ ప్రభుత్వం కొనసాగివుంటే 2020 కంతా పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేది.. పోలవరం ప్రాజెక్టు ..మిగతా 2లో

## ఏపీలో 28 ఎంపిపీ... 23 వైస్ ఎంపీపీలకు ఎన్నికలు

కూటమి, వైసీపీ మధ్య పోటాపోటీ

2

## అక్రమ వలసదారులకు దేశం ధర్మసత్రం కాదు

వచ్చే ఏడు బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఖాయం

అప్పుడు చూపిస్తాం మా తడాఖా

ఇమ్మిగ్రేషన్ బిల్లుపై చర్చలో హెూంమంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ మార్చి 27(నిఘా న్యూస్):** అక్రమంగా దేశంలోకి ప్రవేశించే వారికి చోటు లేదని, ఇదేమీ ధర్మసత్రం కాదని కేంద్రహెూంశాఖ మంత్రి అమిత్ షా కఠినంగా హెచ్చరించారు. విద్యా, వ్యాపార పరంగా భారత్‌లోకి విదేశీయులను ఆహ్వానిస్తామని అన్నారు. కానీ, దురుద్దేశంతో దేశంలోకి ప్రవేశించే ..మిగతా 2లో

## అసెంబ్లీలో కాగ్ నివేదిక

రెవెన్యూ రాబడుల్లో 45 శాతం ఉద్యోగుల వేతనాలు

అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోంది

ఐదేళ్లలో 4 లక్షల3 వేల 664 కోట్ల అప్పులు

అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క



**హైదరాబాద్ మార్చి 27(నిఘా న్యూస్):** తెలంగాణ అసెంబ్లీలో గురువారం కాగ్ నివేదికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ..మిగతా 2లో



## డీలిమిటేషన్‌తో 19 శాతానికి పడిపోనున్న
# దక్షిణాది ప్రాతినిధ్యం

జనాభా ప్రాతిపదికన అంగీకరించే ప్రసక్తి లేదు

11 ఏళ్లయినా ఏపీ విభజన మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు

కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం

**హైదరాబాద్ మార్చి 27(నిఘా న్యూస్):** డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేయాలన్న కుట్రలో కేంద్రం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు ఇందుకు దోహదప డుతోందన్నారు. దీనిని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నా మని, కేవలం రాష్ట్రం యూనిట్‌గా మాత్రమే సీట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీ లిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన నియోజక వర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24 శాతం 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాలను నియంత్రించడానికి నియోజకవర్గాల పునర్విభజనను కేంద్రం వినియోగించుకుంటోంది. రాజకీయాలకు అతీతంగా దీనిపై ఒకే మాటపై నిలబడి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. అందుకే ఇవాళ సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టాం అని సీఎం పేర్కొన్నారు.డీలిమిటేషన్ వల్ల జనాభా నియంత్రణ శాపం ..మిగతా 2లో

## ఓలా, ఉబెర్, ర్యాపిడోలకు కేంద్రం చెక్

త్వరలో దేశీయంగా క్యాబ్ సర్వీసులు

సహకార సంఘాల నేతృత్వంలో దేశంలో ఇన్సూరెన్స్ కంపెనీలు

కేంద్రహెూంమంత్రి అమిత్ షా వెల్లడి




**న్యూఢిల్లీ మార్చి 27(నిఘా న్యూస్):** ప్రస్తుతం దేశంలో గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న ఓలా, ఉబెర్, ర్యాపిడో వంటి కంపెనీలకు చెక్ పెట్టేందుకు కేంద్రం సన్నద్ధం అవుతోంది. పబ్లిక్‌ట్రాన్స్ పోర్ట్ కేటగిరీలో సేవలను అందిస్తున్న ఈ కంపెనీలు ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్నారు. ఆన్‌లైన్ క్యాబ్ బుకింగ్ సేవల వ్యాపారంలో ఇవి గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న సంగతి తెలిసిందే. ఇవి ప్రజల నుంచి అధికంగా రేట్లు- వసూలు చేయటం నుంచి డ్రైవర్లకు తక్కువ చెల్లింపు వరకు అనేక ఆరోపణలను సైతం అందుకుంటున్న సంగతి తెలిసిందే. అయితే తాజగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వీటి గుత్తాధిపత్యానికి బ్రేక్ వేసే అతిపెద్ద ప్రకటన గురించి పార్లమెంటుకు వెల్లడిరచారు. మోదీ సర్కార్ రానున్న కొద్ది నెలల్లో క్యాబ్ సేవలను ఓలా, ఉబెర్ తరహాలోనే స్టార్ట్ చేసేందుకు సన్నాహాలు చేస్తోందని వెల్లడిరచారు. ఇందుకోసం ..మిగతా 2లో

## హెచ్‌సీయూసీ భూముల వేలాన్ని విరమించుకోవాలి

ముఖ్యమంత్రి రేవంత్‌కు లేఖ రాసిన కిషన్ రెడ్డి

400 ఎకరాల భూమితో హెచ్‌సీయూకు సంబంధం లేదు

ఇది పక్కాగా ప్రభుత్వ భూమి

అభివృద్ధి పనులకు వాడుకుంటే తప్పేందన్న మంత్రి శ్రీధర్ బాబు



## కూటమి ప్రభుత్వంలోనే...
# హిందూ ధర్మంపై దాడులు



తిరుమల పవిత్రతను భంగం కలిగించే రీతిలో ప్రవర్తించారు

కాశీనాయన క్షేత్రాన్ని కూల్చివేశారు

ఎక్స్ వేదికగా జగన్ మండిపాటు

**అమరావతి మార్చి 27(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆలయాల కూల్చి వేతలు, హిందూధర్మంపై కొనసాగుతున్న దాడులపై మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్రంగా స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన దేవుడు అంటే భక్తి, భయం ఉన్నది ఎవరికి, ఎవరి హయాంలో ఆధ్యాత్మిక శోభ విలసిల్లింది. ఎవరి హయాంలో హైందవ ధర్మాన్ని పరిరక్షించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రసిద్ధ ..మిగతా 2లో

## హరీష్ రావుపై ఏడుపు బంద్ చేయ్

తెలంగాణలో ఉప ఎన్నికలు ఖాయం

ముఖ్యమంత్రి రేవంత్‌కు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వార్నింగ్



## బంగ్లాకు జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ మార్చి 27(నిఘా న్యూస్): బంగ్లాదేశ్ 53వ స్వాతంత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని మోదీ బంగ్లా తాత్కాలిక అధినేతకు లేఖ రాశారు. బంగ్లాదేశ్ 53వ జాతీయ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్‌కు లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానంగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం అందించిన స్ఫూర్తి భారతదేశం,బంగ్లాదేశ్ సంబంధాలకు పునాదిగా అభివర్ణించారు. ఆ దేశ స్థాపనలో భారతదేశం పాత్రను బంగ్లాదేశ్‌కు గుర్తు చేశారు. బంగ్లాదేశ్‌లో షేక్ ముజిబుర్ రెహ్మాన్ వారసత్వాన్ని తుడిచి పెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో లేఖలో విముక్తి యుద్ధం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. షేక్ హసీనా ప్రభుత్వాన్ని పడగొట్టి తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస చర్చనీయాంశంగా మారింది. ఐక్యరాజ్య సమితి మానవహక్కుల శాఖ అధికారిక నివేదిక ప్రకారం, ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీలుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు జరిగాయంటేనే పరిస్థితి తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ కారణంగానే చిరకాల మిత్రులైన భారత్, బంగ్లా మధ్య దూరం పెరుగుతూ వస్తోంది. ఇలాంటి సమయంలో స్నేహ హస్తం అందించేందుకు ఇండియా ఎల్లప్పుడూ సిద్ధమనే సంకేతం పంపిస్తూ లేఖ రాయడం విశేషం.

## అసెంబ్లీలో కాగ్ నివేదిక

మొదటి పేజీ తరువాయి...

భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు- కాగా, చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లు-గా చెప్పారు. గత ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు చేసినట్టు సదరు కాగ్ రిపోర్ట్‌లో వెల్లడైంది. 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ. 49,618 కోట్ల అప్పులు తీసుకున్నట్టు కాగ్ పేర్కొంది. గత ఏడాది కాలంలో 200 శాతం ఎఫ్ఆర్బీఎం పరిధి పెరిగినట్లు తెలిపింది. పలు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లని వెల్లడించింది. వేతనాల కోసం రూ.26,981 కోట్లు ఖర్చు చేసినట్టు కాగ్ రిపోర్ట్‌లో వెల్లడైంది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45 శాతం సర్కార్ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చుపెట్టారని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45 శాతం సర్కార్ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చుపెట్టారని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లు-ని స్పష్టం చేసింది.2023-24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.76,776 కోట్లు- చెల్లింపులు జరిగాయని, 2022-24లో ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.53,144 కోట్లు-గా కాగ్ వెల్లడి రచింది. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని, ఆమో దం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు కాగా, ఇది రూ.1,11,477 కోట్లుగా కాగ్ నివేదికలో వెల్లడ్కెంది.

## కూటమి ప్రభుత్వంలోనే... హిందూ ధర్మంపై దాడులు

మొదటి పేజీ తరువాయి...

కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు, రాష్ట్రంలో ఆలయాలపైన, హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులకు ప్రత్యక్ష సాక్ష్యాలు కావా అని జగన్ ప్రశ్నించారు. ఇక, అటవీ ప్రాంతంలో ఉన్న కాశినాయన క్షేత్రంలో నిర్మాణాల నిలిపివేతతో పాటు, వాటి తొలగింపుపై 2023 ఆగస్టు 7న కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇచ్చింది అని మాజీ సీఎం జగన్ తెలిపారు. కానీ, ఆ క్షేత్ర పరిరక్షణకు మా ప్రభుత్వం నడుంబిగించిన మాట వాస్తవం కాదా, ఈ అంశంపై అప్పటి కేంద్ర మంత్రికి నేనే స్వయంగా లేఖరాసి కాశినాయన క్షేత్ర పరిధిలో ఉన్న 12.98 హెక్టార్ల భూమిని అటవీశాఖ నుంచి మినహాయించాలని కోరాను. మా ఐదేళ్ల పాలనలో కాశినాయన క్షేత్రానికి వ్యతిరేకంగా ఎవ్వరూ ఒక్క చర్య కూడా తీసుకోలేదు. ఆలయాల పట్ల, ఆధ్యాత్మిక కేంద్రాల పరిరక్షణ పట్ల మాకున్న చిత్తశుద్ధికి నిదర్శనం ఇది అని జగన్ తెలిపారు. మరోవైపు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల నుంచే ఇదే కాశినాయన క్షేత్రంలో ఏం జరిగిందో రాష్ట్రం అంతా చూస్తోంది అని వైఎస్ జగన్ ఆరోపించారు. ఒక ప్రసిద్ధ క్షేత్రంపై బుల్డోజర్లు నడిపి కిరాతకంగా, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదేశాలతో, ఆర్డీఓ పర్యవేక్షణలో కూల్చివేస్తూ వచ్చారు. అయితే, డిప్యూటీ సీఎం పర్యవేక్షణలో ఉన్న పర్యావరణ, అటవీశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇచ్చిన కూల్చివేత ఉత్తర్వులతో హిందూ ధర్మంపైన, ఆధ్యాత్మిక క్షేత్రాలపైన దాడి చేశారని మండిపడ్డారు. ఇక, ఈ కూటమి ప్రభుత్వం వచ్చాకే వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టను దిగజారుస్తూ జరిగిన తిరుమల లడ్డూ దుష్ప్రచార వ్యవహారమైనా, టీటీడీ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా తొక్కిసలాటలో భక్తులు మరణించిన ఘటన విషయంలోనైనా, ఇప్పుడు కాశీనాయన క్షేత్రంలో గుడి కూల్చివేశారని జగన్ తెలిపారు.

## అక్రమ వలసదారులకు దేశం ధర్మసత్రం కాదు


మొదటి పేజీ తరువాయి...

వారి పట్ల కఠిన వైఖరితో ఉంటామని హెచ్చరించారు. దేశాభివృద్ధికి సహకరించే వారికి మేము ఎల్లప్పుడు సహకరిస్తాం. కానీ, దురాలోచనతో దేశంలోకి ప్రవేశించి, హాని కలిగించాలనుకునే వారి పట్ల మోదీ సర్కారు కఠిన వైఖరి అవలంబిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని దేశంలో అడుగు పెట్టనివ్వం. అలాంటి వారికి మా దేశం ధర్మశాల కాదని గుర్తు పెట్టుకోవాలని అమిత్ షా హెచ్చరించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఇమ్మిగ్రేషన్ బిల్లును లోక్‌సభ గురువారం ఆమోదించింది. చొరబాటు, అక్రమ వలసలను ఆపడం లక్ష్యంగా తీసుకువచ్చిన ఈ బిల్లు పేరు ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారిన్ బిల్లు 2025. ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాభివృద్ధి కోసం వస్తున్న వలసదారులను మేము స్వాగతిస్తామని హోంమంత్రి లోక్‌సభలో వెల్లడిరచారు. విద్య, వ్యాపారం, పరిశోధన కోసం దేశానికి వచ్చే వారిని మేము స్వాగతిస్తాము. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనేది ప్రధాని మోడీ లక్ష్యం. అందుకే చాలా పాత చట్టాలను రద్దు చేశామన్నారు. వలస అనేది ఒక ప్రత్యేక సమస్య కాదు. దేశంలోని అనేక సమస్యలు దీనితో ముడిపడి ఉన్నాయి. జాతీయ భద్రత దృష్ట్యా, దేశ సరిహద్దులోకి ఎవరు ప్రవేశిస్తారో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దేశ భద్రతకు హాని కలిగించే వారిపై తీవ్రంగా వ్యవహరిస్తామని అన్నారు. ఈ బిల్లు దేశ భద్రతను బలోపేతం చేస్తుందని, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు సహాయపడుతుందని కేంద్ర హోం మంత్రి అన్నారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చిన తర్వాత, వలసలు, విదేశీ పౌరులకు సంబంధించిన నాలుగు పాత చట్టాలు కూడా రద్దు చేయబడతాయి. దీంతో అక్రమ చొరబాటు- దారులకు అడ్డుకట్టపడుతుంది. ఇమ్మిగ్రేషన్ అండ్ విదేశీ బిల్లు 2025 చట్టంగా మారిన తర్వాత ప్రభుత్వం 4 చట్టాలను రద్దు చేస్తుంది. వీటిలో విదేశీయుల చట్టం 1946, పాస్‌పోర్ట్ చట్టం 1920, విదేశీయుల నమోదు చట్టం 1939, వలస చట్టం 2000 ఉన్నాయి.

## రేవంత్‌ను గెలిపించిందే..
# కేసీఆర్‌ను జైల్లో పెట్టమని

మొదటి పేజీ తరువాయి...

గమనిస్తున్నారని చెప్పారు.కక్ష సాధింపుల ఆలోచన ప్రభుత్వానికి లేదు. కక్ష సాధింపులకు పాల్పడితే మీరంతా చంచల్‌గూడ జైల్లోనో, చర్లపల్లి జైల్లోనో ఉండేవారు. సలహాలు ఇస్తారనుకుంటే ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారు. అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేస్తే రూ. 500 ఫైన్ వేస్తారు. కానీ, ఎంపీగా ఉన్న తనను చర్లపల్లి జైలుకు పంపారు. జైల్లో నిద్రలేని రాత్రులు గడిపాను. డిటెన్షన్ సెల్లో 16 రోజులు నన్ను నిర్బంధించారు. రాత్రిపూట లైట్లు- ఆపమని అడిగినా, జైలు సిబ్బంది ఆపేవారు కాదు. ఎందుకని అడిగితే పై నుంచి ఆదేశాలు ఉన్నాయనేవారు. రాజకీయ కక్షసాధింపులు చేసింది మీరు. నా బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిల్‌పై వచ్చి వెళ్లా. కక్ష సాధింపు మీదా నాదా పైనుంచి దేవుడు అన్నీ చూస్తాడని వేచి చూశా. నేను ప్రమాణస్వీకారం చేసిన రోజే, వాళ్లు ఆస్పత్రి పాలయ్యారు. నేను కక్ష సాధింపులకు పాల్పడితే మీ కుటుంబం అంతా జైలుపాలే. ఇప్పటివరకు మేం అక్రమ కేసులు పెట్టలేదు. కేటీఆర్, కేసీఆర్‌ను జైల్లో వేయాలని చాలా మంది మమ్మల్ని అడుగుతున్నారు. కానీ, అక్రమ కేసులు పెట్టి వాళ్లను జైలుకు పంపే కక్షపూరిత రాజకీయాలు చేసే వ్యక్తిని కాదని రేవంత్ అన్నారు. భారాస మొదటి విడత ప్రభుత్వం కేవలం రూ.13 వేల కోట్లు- రుణమాఫీ చేసింది. తొలి విడత రుణమాఫీకి ఐదేళ్లు తీసుకున్నారు. రెండోసారి గెలిచాక రుణమాఫీని అసలు పూర్తే చేయలేదు. నాలుగేళ్ల తర్వాత మాత్రం రూ.11 వేల కోట్లు- మాఫీ చేశారు. నాలుగేళ్ల తర్వాత రుణమాఫీ చేసినందుకు వాటికి వడ్డీ రూ.8,500 కోట్లకు పైగా అయ్యింది. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.26 వేల కోట్లు- రుణమాఫీ చేశాం. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని రైతుబంధు కూడా వేయలేదు. భారాస ఎగవేసిన రైతుబంధు రూ. 7,625 కోట్లు మేం చెల్లించాం. వరి వేస్తే ఉరే అని మాజీ సీఎం స్వయంగా బెదిరించారు. మేం మాత్రం వరి వేసిన వారికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చాం అని రేవంత్ తెలిపారు. ప్రాజెక్టుల కోసం పేదల భూములు తీసుకున్న కేసీఆర్, వాళ్ల బంధువుల భూములు మాత్రం తప్పించారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు దిగువన ఉన్న రైతులు అందోళన చేయలేదా అని ప్రశ్నించారు. 14 గ్రామాల ప్రజలను పోలీసులతో కొట్టించి బలవంతంగా భూసేకరణ చేశారన్నారు. ప్రాజెక్టు వద్ద ఎవరికి భూములు, ఫామ్‌హౌజ్‌లు ఉన్నాయో నిజనిర్ధారణ కమిటీ- వేద్దామా కేసీఆర్ ఫామ్‌హౌజ్ చుట్టూ కాలువలు తీసినట్లు నిరూపిస్తాను. నేను భూసేకరణను వ్యతిరేకించలేదు. పరిహారం చెల్లించాలని ధర్నాలు చేశాను. కమీషన్ల కోసం ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేశారు. రూ.36 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి, రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం చేపట్టారు. కాళేశ్వరం అవినీతి విషయంలో త్వరలోనే వీళ్లు జైలుకు వెళ్తారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఏకసభ్య కమిషన్ నివేదిక ఇచ్చిందని రేవంత్ అన్నారు. అసలు బీఆర్ఎస్‌కు ఉచిత కరెంట్‌తో ఏం సంబంధం. రాష్ట్రంలో ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. రైతుల ఉచిత కరెంట్ కోసం రూ.33వేల కోట్లు- ఖర్చు చేశాం. బీఆర్ఎస్ పదేళ్లలో చేయని పనులు.. మేం 10 నెలల్లో చేశాం. తెలంగాణ ఏర్పడినప్పుడు రాష్ట్ర అప్పు రూ.72వేల కోట్లు-. కార్పొరేషన్ అప్పులు కూడా కలిపితే రూ.90 వేల కోట్లు-. ఈ పదేళ్లలో అప్పులే రూ.3.50లక్షల కోట్లు దాటింది. మేం అధికారంలోకి వచ్చే నాటికి అప్పు రూ.6.69 లక్షల కోట్లు-. ఇతర బకాయిలతో కలిపి రూ.7.05 లక్షల కోట్లు-. పెండిరగ్ బిల్లులే రూ.40వేల కోట్లు పెట్టిపోయారు. మేం 15 నెలల్లో రూ.1.58లక్షల కోట్ల అప్పు చేశాం. కొత్తగా చేసిన అప్పులో రూ.1.53లక్షల కోట్లు- పాత అప్పులకే చెల్లించాం. కాళేశ్వరంపై రూ.70,490 కోట్లు అప్పు తీసుకొచ్చారు. కూలిపోయిన ఆ ప్రాజెక్ట్‌కు రూ.5వేల కోట్లకు పైగా చెల్లించాం. గత సీఎం డాక్టర్, ఇంజనీర్, డిజైనర్ నేనే అంటూ కాళేశ్వరం కట్టారు. ఇంజనీర్లు చెప్పినా వినకుండా మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ కట్టారు. ఏడో వింత అంటే మూడేళ్లకే పనికి రాకుండా పోయింది. ఇప్పుడు నీళ్లు నిలిపితే కూలుతుందని నిపుణులు చెబుతున్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే తెలంగాణలో వరి దిగుబడి పెరిగిందని అంటూ కేటీఆర్ పై విరుచుకు పడ్డారు.



## బూతు పిత రేవంత్

హైదరాబాద్ మార్చి 27(నిఘా న్యూస్): కొండారెడ్డి పల్లి పోదామా కొడంగల్ పోదామా..? రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయ్యిందని నిరుపిస్తారా..? అంటూ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఒకవేళ రుణమాఫీ 100 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ అసెంబ్లీలో సవాల్ విసిరారు. రైతు భరోసా కింద రైతులకు రూ.15 వేలు ఇస్తామని చెప్పలేదా, మహిళలకు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. దొడ్డు వడ్లకు కూడా క్వింటాకు రూ.500 వంద బోనస్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు. కానీ ఎన్నికల తర్వాత మాట మార్చి కేవలం సన్న వడ్లకే ఇస్తామని కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఉప్పు - నిప్పులాగా కొట్లాడుకుంటాం. కానీ చెన్నైలో సీఎం రేవంత్ రెడ్డిని గౌరవించానని, అది నా సంస్కారం అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్కటి చెప్పదలచుకున్నా మీరు నేను చెన్నై మీటింగ్‌కు వెళ్లాం. అక్కడ మీరు ఒక ప్రతిపాదన పెట్టారు. నేను మీ పార్టీ వ్యక్తిని కాదు.ఇక్కడ ఉప్పు నిప్పులాగా కొట్లాడుకుంటాం, కానీ నేను మిమ్మల్ని గౌరవించి.. మా సీఎం చెప్పిన మాట కరెక్ట్ అని 33 శాతం కాదు 36 శాతం ఇవ్వొచ్చని చెప్పాను. ఎందుకంటే నాకు ఆ సంస్కారం ఉంది. ఎందుకంటే నీవు మా ముఖ్యమంత్రివి కాబట్టి,హద్దులు, సరిహద్దులు దాటిన తర్వాత నిన్ను కాపాడాలి. నిన్ను గౌరవించాలి. అది నా బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. అలాగే కేంద్రం చేస్తున్న అక్రమాలపై నిలదీయాల్సిందేనని అన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ హయాంలోనూ కేంద్రంతో సఖ్యతగా ఉన్నా దక్కిందేమీ లేదన్నారు. ఓ స్త్రీ రేపు రా' మాదిరి కాంగ్రెస్ పరిపాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. తెల్లారి లేస్తే ప్రజాపాలన అంటారు. కానీ నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో, మీ ప్రజా పాలనలో ప్రజాస్వామిక స్ఫూర్తి కూడా అంతే ఉంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామంటున్నరు. కానీ అత్తాకోడల్లకు పంచాయతీ పెట్టారు. తులం బంగారం, ఆసరా పెన్షన్ల కోసం అత్తాకోడళ్ల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అప్పట్లో ఊర్లల్లో గోడల మీద రాసేది ఓ స్త్రీ రేపు రా అని ఇవాళ వీళ్ల పరిపాలన కూడా అట్లనే ఉంది. ఏది అడిగినా ఓ స్త్రీ రేపు రా,బిమహిళలను కోటీశ్వరులను చేస్తారంటా ఎట్ల చేస్తారో తెలియదు కానీ, 40 శాతం బడ్జెట్‌ను చూసిన తర్వాత ప్రజలకు అర్థమైంది వీళ్ల పాలన అని కేటీఆర్ పేర్కొన్నారు. రూ. 2,500 కోసం ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారు. బంగారం అన్నారు. లంకె బిందెలు దొరికినంక ఇస్తారా, కేసీఆర్ కిట్ బంద్ అయిపోయింది. న్యూట్రిషన్ కిట్ ఆగిపోయింది. బతుకమ్మ చీరలు, రంజాన్ తోపా బంద్, ఆశాలు, అంగన్‌వాడీ కార్మికులను మోసం చేశారు. ఇంచా చాలా ఉన్నాయి. -క్రైమ్ రేట్ పెరిగిపోతోందని డీజీపీనే స్వయంగా చెప్పారు. ప్రోటోకాల్ వయిలేషన్స్ కూడా జరుగుతున్నాయని కేటీ-ఆర్ పేర్కొన్నారు. హరీశ్‌రావు మీద పెట్రోల్ పోసి చంపేస్తా అని కాంగ్రెస్ నాయకుడు అంటడు. కానీ చర్యలు, కేసులు ఉండవు. కానీ మా మీద కేసులు, చర్యలు ఉంటాయి. ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ, ఐఆర్ పెండిరగ్‌లో ఉన్నాయి. ఐఆర్ అంటే ఇప్పట్లో రాదు. డీఏ అంటే దయచేసి అడగొద్దు.. పీఆర్సీ అంటే పనికి రాని చర్చలు అని ఉద్యోగులు అనుకుంటున్నారు. అలా పరిస్థితి అయిపోయింది. ఓల్డ్ పెన్షన్ స్కీం ఎప్పుడు తెస్తారో చెప్పాలని ప్రశ్నించారు.

## హెచ్‌సీయూసీ భూముల వేలాన్ని విరమించుకోవాలి

హైదరాబాద్ మార్చి 27(నిఘా న్యూస్): హెచ్‌సీయూ వద్ద ప్రభుత్వానికి దక్కిన 400 ఎకరాల భూమిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. ఈ భూములను వేలం వేయొద్దని సూచించారు. హెచ్‌సీయూలో 400 ఎకరాల భూముల వేలాన్ని విరమించుకోవాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. గతంలో ప్రభుత్వ భూముల విక్రయాన్ని రేవంత్ రెడ్డి వ్యతిరేకించారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వం భూమి అని దీనికి హెచ్‌సీయూకి సంబంధం లేదని మంత్రి శ్రీధర్‌బాబు అసెంబ్లీలో ప్రకటించారు. ఈ భూమిలో ఎలాంటి బఫెలో లేక్ , పికాక్ లేక్ లాంటివి లేవని స్పష్టం చేశారు. రాతి నిర్మాణాలు, పుట్టగొడుగు ఆకారపు అపురూపమైన రాయిని గ్రీన్ జోన్‌గా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా బడ్జెట్ డిస్కషన్ సందర్భంగా గచ్చిబౌలిలో వివాదాస్పద భూమిపై మాట్లాడారు. అక్కడ ఐటీ, ఇతర పరిశ్రమలు వచ్చేలా చేస్తున్నామని తెలిపారు. అక్కడ రిజర్వ్ ఫారెస్ట్ లేదని జింకలు, పులులు, సింహాలు లేవని తెలిపారు. కానీ అక్కడ కొన్ని గుంట నక్కలు చేరి ఇలా ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. దానిని డెవలప్‌మెంట్‌కు వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. గుట్టుగా ఎవరికీ కట్టబెట్టలేదని ఓపెన్ ఆక్షన్ ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. యూనివర్సిటీ పిల్లలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి సంబంధించి విషయాల్లో భూసేకరణ చేస్తే అడ్డంకులు సృష్టించొద్దని సూచించారు.

## పునరావాసం పూర్తయ్యాకే... పోలవరం నీళ్లు వదిలి పెడతాం

మొదటి పేజీ తరువాయి...

నిర్మాణ వ్యయం కూడా పెరిగింది.. పోలవరం కోసం తెలంగాణలో ఉన్న 7 మండలాలను ఏపీలో విలీనం చేశామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత జగన్ పాలనలో డయాఫ్రమ్ వాల్ కొట్టుకు పోయింది.. జగన్ సర్కార్ నిర్లక్ష్యం వల్ల వందల కోట్ల ప్రజాధానం వృధా అయిందని సీఎం చంద్రబాబు ఆరోపించారు. అలాగే, గత ప్రభుత్వంలో పోలవరానికి వచ్చిన డబ్బులు దారి మళ్లించారు.. దాని వల్ల నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇక, ప్రాజెక్ట్ కోసం భూములు ఇచ్చి అనేక ఇబ్బందులు పడ్డారు.. 2027నాటికి పూర్తి స్థాయిలో పునరావాసం కల్పించడమే లక్ష్యంగా పెట్టు-కున్నాం.. పునరావాసం పూర్తయ్యాకనే.. ప్రాజెక్టు నీళ్లు వదిలి పెడతాం. నిర్వాసితుల ఆదాయం పెరిగే మార్గాలను కూడా కల్పిస్తామన్నారు. నిర్వాసితులు ఇతరుల మాటలు విని మోసపోవద్దు అని సూచించారు. అన్ని డాక్యుమెంట్లు- సరిగ్గా ఉంటేనే కేంద్రం పునరావాసం నిధులు ఇస్తుంది. దళారులు, మధ్యవర్తులు, దొంగలు లేకుండా నిర్వాసితుల ఖాతాల్లో డబ్బులు వేసిన ఘనత ఎన్డీయే ప్రభుత్వానికి దక్కుతుందని చంద్రబాబు వెల్లడిరచారు. పోలవరం వ్యూ పాయింట్ నుంచి ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని సైతం పరిశీలించారు. ఇక, ఈ సందర్భంగా పోలవరం నిర్వాసితులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరు అయ్యారు. గత కొన్నేళ్లగా ఎదురైన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబుకి పోలవరం నిర్వాసితులు వివరించారు. అయితే, వరదల సమయంలో ఇల్లు ఖాళీ చేసిన వారిని నాన్ రెసిడెంట్ గా చూపించి పరిహారం ఇవ్వలేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి పోలవరం నిర్వాసితులు తెలియజేశారు. గత ప్రభుత్వ హయంలో నిర్వాసితులను తెలంగాణలో కలపాలని రోడ్డెక్కినట్టు గుర్తు చేశారు. తమను ఈ ప్రభుత్వమైన అదుకోవాలని వారు కోరారు.

## హరీష్ రావుపై ఏడుపు బంద్ చెయ్

హైదరాబాద్ మార్చ్ 27 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడంపై గులాబీ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావని సీఎం రేవంత్ రెడ్డి అన్న కామెంట్స్ కు కౌంటర్ ఇస్తూ రెచ్చిపోయారు. కౌశిక్ రెడ్డి. తెలంగాణలో ఖచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయని పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. ఇవాళ అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర గులాబీ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి జాగిరు కాదని, తెలంగాణలో ఎలాగైనా ఉప ఎన్నికలు వస్తాయని తేల్చి చెప్పారు. సుప్రీం కోర్టు మీద తమకు నమ్మకం ఉందని వెల్లడించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా తీర్పు రావడం గ్యారంటీ అని స్పష్టం చేశారు పాడి కౌశిక్ రెడ్డి.మంత్రి పొంగులేటి రాఘవ కన్స్ట్రక్షన్ కంపెనీని బ్యాన్ చేయాలని కూడా డిమాండ్ చేశారు. కేసీఆర్ మాత్రమే రైతుల సంక్షేమం కోసం పనిచేశారని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వంలో శాంతిభద్రతలు చాలా చక్కగా ఉండేవన్నారు. కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత శాంతిభద్రలు పూర్తిగా క్షీణించాయని ఫైర్ అయ్యారు పాడి కౌశిక్ రెడ్డి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ కు పరాభవం తప్పదని హెచ్చరించారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు మీద ఏడుపు ఇకనైనా బంద్ చెయి అంటూ సీఎం రేవంత్ రెడ్డికి వార్నింగ్ ఇచ్చారు.

## మేడ్చల్‌కు దిష్టి తగిలింది

హైదరాబాద్ మార్చి 27 (నిఘా న్యూస్) తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తనదైన హాస్యశైలితో నవ్వులు పూయించారు. పంచ్ డైలాగులతో సామాజిక మాధ్యమాల్లో తరచూ ట్రెండింగ్‌లో ఉండే మల్లారెడ్డి, తాజాగా అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు మళ్లీ ఆసక్తి రేకెత్తించాయి. శాసనసభలో మాట్లాడుతూ నేను రెండు ముఖ్యమైన విషయాలు చెప్పాలనుకుంటున్నాను. ఒకటి ప్రభుత్వానికి రూ. 1100 కోట్లు లాభం వచ్చే అంశం, రెండోవది మా మేడ్చల్ నియోజకవర్గంలోని సర్పంచ్‌లు, కౌన్సిలర్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అని మల్లారెడ్డి అన్నారు. ఇది విన్న అసెంబ్లీ సభ్యులు ఒక్కసారిగా నవ్వారు. దీంతో మల్లారెడ్డి తన నియోజకవర్గ పరిస్థితిని వివరించడం ప్రారంభించారు. మా మేడ్చల్ నియోజకవర్గానికి దిష్టి తగిలింది. 61 గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం అయ్యాయి. పదేళ్ల రిజర్వేషన్ల విధానం తెచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు ఐదేళ్లలోనే అన్ని రద్దు చేసింది. దయచేసి ఇదే రిజర్వేషన్ కొనసాగించాలి. మమ్మల్ని జీహెచ్‌ఎంసీలో విలీనం చేయొద్దు అంటూ ప్రభుత్వాన్ని కోరారు.

## డీలిమిటేషన్‌తో 19 శాతానికి పడిపోనున్న దక్షిణాది ప్రాతినిధ్యం

మొదటి పేజీ తరువాయి...

కాకూడదన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదని, ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలన్నారు. పునర్విభజనకు జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదని, రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని నియోజకవర్గ పునర్విభజన చేయాలన్నారు. అన్ని పార్టీలతో సంప్రదింపుల తర్వాతనే లోక్‌సభ సీట్ల పునర్విభజన చేయాలని సీఎం పేర్కొన్నారు. పునర్విభజన పారదర్శకంగా జరగాలి. జనాభా నియంత్రణ శాపం కాకూడదు. జనాభా వాటా తగ్గిన రాష్ట్రాలు నష్టపోకూడదని అన్నారు. దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కూడా పునర్విభన 25 ఏండ్లు వాయిదా వేశారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలనే ఆలోచన సరికాదు. కేంద్రమే నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి అంటున్నారు. కేంద్రానికి తెలంగాణసభ నుండి తీర్మానం చేసి పంపాలని నిర్ణయం తీసుకున్నామని శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ మద్దతు తెలపాలని అన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం చెడిపోతుందని ఆనాడు ఇందిరా గాంధీ భావించారు. అందుకే చట్టాన్ని సవరించి పునర్విభజన చేశారు. ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన అంశం మళ్లీ చర్చకు రావడంతో దక్షిణాదిలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని సీఎం రేవంత్ అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరిగేలా కేంద్రం వ్యవహరిస్తే ఖచ్చితంగా మనం ఎదుర్కోవాలి. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేశాయి. ఇకపోతే ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాలను పునర్విభజన చేయాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మనపై వివక్ష చూపుతోందని 11 ఏళ్లుగా ఈ అంశాన్ని తొక్కిపెట్టిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలను ప్రజల ముందుంచేందుకే సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టామని సీఎం అన్నారు. రాజకీయాలకు అతీతంగా పునర్విభజనపై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిద్దాం. అవసరమైతే పోరాటబాట పడుదాం. త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి, కెకెల ఆధ్వర్యంలో అన్ని పార్టీలతో సమావేశం నిర్వహిస్తాం. ఈ సమావేశానికి అందరూ రావాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. నిజానికి డీలిమిటేషన్‌పై గందరగోళం నెలకొందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ డీలి మిటేషన్‌పై సమావేశం ఏర్పాటు చేశామని వివరించారు. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించ బోమని తీర్మానం చేశామని, జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను దివంగత ప్రధాని వాజ్‌పేయీ కూడా వ్యతిరేకించారని గుర్తు చేశారు. 24 శాతం ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి 36 శాతం పన్నులు కడుతున్నాయి. కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు చాలా తక్కువ వస్తున్నాయి. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్‌కు మాత్రం కేంద్రం పన్నుల్లో ఎక్కువ వాటా ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## ఓలా, ఊబెర్, ర్యాపిడోలకు కేంద్రం చెక్

మొదటి పేజీ తరువాయి...

సహకార టాక్సీ ప్లాట్ ఫారమ్ అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు- ప్రకటించారు. ప్రజలు తమ టూవీలర్స్, త్రీవీలర్స్, ఆటోలు, కార్లను ఇందులో నమోదు చేసుకోవటం ద్వారా ప్రయోజనం పొందవచ్చని పార్లమెంటులో ప్రకటించారు. ఈ సహకార టాక్సీ ప్లాట్ ఫారమ్ నుంచి వచ్చే లాభాలు నేరుగా రిజిస్టర్ చేసుకున్న డ్రైవర్లకు వెళతాయని ఆయన అన్నారు. ఈ ప్రకటన ప్రైవేటు- సర్వీస్ ప్రొవైడర్ల వలన ఓలా, ఉబెర్, ర్యాపిడోలకు నిద్రలేకుండా చేస్తోంది. ఇప్పటికే ఓఎన్డీసీ వంటి ఓపెన్ ప్లాట్ ఫారమ్ ఆధారంగా బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన మెట్రో నగరాల్లో వివిధ యాప్స్ సదరు దిగ్గజ కంపెనీల పోటీ ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థ రంగంలోకి దిగితే పోటీ మరింత పెరుగుతుందని తెలుస్తోంది. కానీ ప్రజలకు దీని వల్ల మెరుగైన సేవలు తక్కువ ధరలకు లభించే అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు. ఇదే క్రమంలో కేంద్రం త్వరలోనే అతిపెద్ద ఇన్సూరెన్స్ కంపెనీని కూడా సహకార సంఘాల ఆధారంగా స్టార్ట్ చేయాలనే ప్రణాళికలను రచిస్తోందని అమిత్ షా వెల్లడిరచటం ప్రైవేటు- బీమా కంపెనీలను కుదిపేస్తోంది. ఓలా ఉబెర్ వంటి పెద్ద కార్పొరేట్ల హవాను రెయిడ్ హెయిలింగ్ వ్యాపారంలో నివారించటానికి ప్రయత్నాలు దీనికి ముందు 2017లోనే ఢిల్లీలో స్టార్ట్ అయ్యాయి. ఇందులో భాగంగా ఢిల్లీలోని టాక్సీ డ్రైవర్లు ప్రత్యేకంగా సేవా క్యాబ్ పేరుతో ముందుకొచ్చారు. అయితే కేంద్ర హోం మంత్రి ప్రకటించిన కొత్త యాప్ వీటి ఆధిపత్యాన్ని తట్టుకుని నిలబడుతుందా లేక మట్టికరుస్తుందా అనే అంశం వేచి చూడాల్సిన విషయం.

## ఏపీలో 28 ఎంపిపీ.. 23 వైస్ ఎంపీపీలకు ఎన్నికలు

అమరావతి మార్చి 27(నిఘా న్యూస్) ఏపీలో స్థానిక సంస్థల స్థానాల 28 ఎంపీపీలు, 23 వైస్ ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధానంగా కూటమి , వైసీపీ మధ్య పోటీ నెలకొంది. కాగా కడప జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవికి తాము పోటీ చేయడం లేదని టీడీపీ కూటమి ప్రకటించింది. దీంతో అక్కడ వైసీపీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశముంది. కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం ఎంపీపీ ఎన్నికలో ఉత్కంఠత నెలకొంది. గతంలో ఎంపీపీగా ఉన్న శాంతకుమారి మరణంతో ఇక్కడ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎంపీటీసీ ఎన్నికల్లో అప్పటి వైసీపీ ప్రభుత్వం అనుసరించిన విధానాలతో ఒక్క ఎంపీటీసీ కూడా టీడీపీకి దక్కలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీకి సంబంధించిన కొంతమంది ఎంపీటీసీలు టీడీపీలో చేరారు. ఇప్పుడు ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ఎవరు ఎంపీపీగా ఎన్నిక అవుతారన్న ఉత్కంఠత కలిగిస్తోంది. పశ్చిమగోదావరి జిల్లా.. అత్తిలిలో ఎంపీపీ ఎన్నిక సందర్భంగా ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ కూటమి, వైసీపీ నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. వైసీపీకి చెందినవారు కారుమూరి నివాసం నుండి ఎంపీటీసీలతో వెళుతుండగా అక్కడ వారిని టీడీపీ కూటమి నేతలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి ఉద్రిక్తతకు దారితీసింది. కాగా మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికకు అధికారులు ఏర్పాట్లు చేశారు. బిక్కవోలు మండలం బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ ఎన్నికయ్యారు. ఏపీలోనే తొలి బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ గెలిచారు. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. తేతలి సుమను అభినందించారు. కడప జిల్లాలో ఉమ్మడి కడప జడ్పీచైర్మెన్ గా వైసీపీకి చెందిన రామగోవింద రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ ప్రకటించారు. ఒకే నామినేషన్ రావడంతో ఎన్నికైనట్లు కలెక్టర్ వెల్లడిరచారు. కడప పరిషత్ ఛైర్మన్ పదవికి తాము పోటీ చేయడం లేదని టీడీపీ కూటమి ప్రకటించింది. దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో జడ్పీ ఛైర్మన్‌గా రామ గోవిందరెడ్డి చేత కలెక్టర్ ప్రమాణస్వీకారం చేయించారు. అనకాపల్లి జిల్లాలో సబ్బవరం మండలం, నారపాడులో వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది. గతంలో వైస్ ఎంపీపీగా ఉన్న చొక్కాకుల గోవింద్ రాజీనామా చేయడంతో ఖాళీ ఏర్పడిరది. దానికి ఈ రోజు ఎన్నిక జరుగుతోంది. దీంతో ఎంపీటీసీలు జనసేన అభ్యర్థి మామిడి లక్ష్మిని వైస్ ఎంపీపీగా ఎన్నుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో నందిగామ మండల ఎంపీపీ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో మండల పరిషత్ కార్యాలయ అధికారులు సర్వం సిద్ధం చేశారు. మొత్తం 14 మంది ఎంపీటీసీలు ఉండగా వైసీపీ 13 గెలిపొందగా టీడీపీ ఒకరు గెలుపొందారు. వైసీపీ నుండి ఒకరు టీడీపీలోకి చేరారు. దీంతో ప్రస్తుతం టీడీపీకి ఇద్దరు, వైసీపీకి 12 మంది సభ్యులు ఉన్నారు. ఇక్కడ ఎన్నికపై ఉత్కంఠత నెలకొంది. ఏలూరు జిల్లాలో కైకలూరు వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది. ప్రధానంగా టీడీపీ కూటమి, వైసిపి మధ్య పోటీ నెలకొంది. మొత్తం 22 మంది ఎంపీటీసీలకు ఒకరు మరణించగా, మరొకరు రాజీనామా చేయగా 20 మంది మధ్య పోటా పోటీ నెలకొంది. కూటమికి పది వైసీపీకి పది మంది ఉండటంతో పోటీ ఉత్కంఠతగా మారింది.

# అసెంబ్లీలో ఉప్పల్ సమస్యలపై మాట్లాడిన ఎమ్మెల్యే



**ఉప్పల్, మార్చి 27 (నిఘా న్యూస్):** ఉప్పల్– వరంగల్ జాతీయ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ పనులు మూడు సంవత్సరాలుగా నత్త నడక నడుస్తున్నాయని, వరంగల్ నుంచి ఉప్పల్ వరకు రెండు గంటల్లోనే వస్తున్నారని ఉప్పల్ నుంచి నగరంలోకి వెళ్లాలంటే అదే సమయం పడుతుందని ఆయన సభదృష్టికి తీసుకువచ్చారు. బ్రిడ్జి పనులు పూర్తి చేయకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్ అండ్ బి మినిస్టర్ రెండు మూడు సార్లు వచ్చి ఒకటి రెండు నెలల పూర్తి చేస్తామని చెప్పారని పనులు మాత్రం జరగడంలేదని, బ్రిడ్జి పనులు ఆలస్యమైన పనులు పూర్తిచేసేలోగా, రోడ్డు సమస్యలు లేకుండా చూడాలని, బ్లాక్ టాప్ చేపట్టాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శాసనసభ దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గంలోని చర్లపల్లి, నాచారం, కుషాయిగూడ ప్రాంతాల్లోని చెరువులను సుందరీకరించాలని కోరారు. నియోజకవర్గం నుంచి ప్రయాగరాజ్ కుంభమేళాకు వేలాదిమంది వెళ్లారని వస్తున్న తరుణంలో ప్రమాదంలో మరణించిన 15 కుటుంబాలను ఆదుకోవాలని అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.

# సోషల్ మీడియా పై పోలీసుల నిఘా



**నారాయణపేట, మార్చ్ 27 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసినా చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన , ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయ బడుతాయని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# గొల్లల మామిడాడ ఫ్యామిలీ హెల్త్ క్లబ్ అధ్యక్షునిగా భాస్కర్ రెడ్డి



**పెదపూడి, మార్చి 27 (నిఘా న్యూస్):** అనపర్తినియోజకవర్గం పెదపూడి మండలం గొల్లల మామిడాడ లోగల జిఆర్ఎస్ఎ ఫ్యామిలీ హెల్త్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం రాత్రి మండల డిప్యూటీ తహసిల్దార్ జె.. గోవింద్ ప్రధాన ఎన్నికల అధికారిగా ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలలో గొల్లల మామిడాడ గ్రామానికి చెందిన ద్వారంపూడి భాస్కర రెడ్డి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుని ఎన్నిక అనంతరం క్లబ్ నూతన కార్యవర్గాన్ని కూడా ప్రకటించారు. ఈ సందర్భంగా క్లబ్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ద్వారంపూడి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధికి తన వంతు సాయం అందిస్తానని క్లబ్ సభ్యుల సహాయ సహకారాలతో గొల్లల మామిడాడ జి ఆర్ ఎస్ ఏ ఫ్యామిలీ హెల్త్ క్లబ్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సత్తి భగవాన్ రెడ్డి, మాజీ ఛాంబర్ అధ్యక్షులు ద్వారంపూడి వెంకటరెడ్డి, క్లబ్ మాజీ అధ్యక్షులు ద్వారపూడి వెంకటరెడ్డి, సబ్బెళ్ళ శివన్నారాయణ రెడ్డి, సబ్బెళ్ళ సూరన్న బాబు, కొవ్వూరి వెంకటరెడ్డి, ద్వారంపూడి బ్రహ్మానంద రెడ్డి, ద్వారంపూడి జగదీశ్వర్ రెడ్డి, ప్రత్యూష మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్ ఫారం



**అనంతగిరి, మార్చి 27 (నిఘా న్యూస్):** విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పాఠశాలలో ప్రమాదకరంగా ఉన్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.పాఠశాల గోడకు ఆనుకొని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు ఇలాంటి కంచ ఏర్పాటు చేయకుండా వదిలేయడం పట్ల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమా డుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కొత్త గోల్ తండా గ్రామంలోని ప్రైమరీ పాఠశాలలో ప్రమాదకరంగా ట్రాన్స్ ఫార్మర్ ఉంది. సంబంధిత అధికారులకు విద్యుత్ బిల్లులను వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ పాఠశాల వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ని సరి చేయడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల విద్యార్థులకు రక్షణ కల్పించాలని తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు కోరారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

## అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు తాటి వెంకటేశ్వర్లు




**ఖమ్మం, మార్చ్ 27 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ సంస్థ బాధితులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే న్యాయం చేయాలని తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు తాటి వెంకటేశ్వర్లు, యర్ర బాబు డిమాండ్ చేశారు. తెలంగాణ అగ్రిగోల్డ్ బాదితుల సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం గురువారం ఖమ్మంలోని గిరి ప్రసాద్ భవనంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తాటి వెంకటేశ్వర్లు, యర్ర బాబు మాట్లాడుతూ 1995లో ప్రారంభించిన అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్లు చేస్తే ఎక్కువ లాభాలు వుంటాయని నమ్మించి, డిపాజిట్లు పేరుతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో దాదాపు ఐదు వేల కోట్ల రూపాయలు వసూలు చేసి పలు కంపెనీలను ప్రారంభించారని, ఆ డబ్బులతో స్థలాలు, రిసార్ట్స్ నిర్మించారని తెలిపారు. 2015లో డిపాజిట్ దారులకు డబ్బులు తిరిగి ఇవ్వాల్సి వచ్చినప్పుడు అగ్రిగోల్డ్ కంపెనీ యాజమాన్యం చేతులు ఎత్తి వేసిందని విమర్శించారు. బాధితులు ఆందోళన చేయడంతో మేనేజిమెంట్‌ను అరెస్టు చేసి గత ప్రభుత్వాలు చేతులు దులుపుకున్నదని, తమ కష్టార్జితం నష్టపోయామని, మోసపోయామని కొంతమంది డిపాజిట్ దారులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. వెంటనే అగ్రిగోల్డ్ బాధితులకు డబ్బులు చెల్లించి రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గోగుల వెంకటేశ్వర్లు, సహాయ అధ్యక్షులు మేకల శ్రీను, ఇటికల రామకృష్ణ, కార్యవర్గ సభ్యురాలు నల్లబోలు సునీత, మునగంటి వీర బ్రహ్మాచారి, ఎస్.డి పాషా, మైలవరపు లక్ష్మి నారాయణ, కట్ల సతీష్, వి.రాజు, కృష్ణయ్య, లక్ష్మి, హేమవతి, అనసూర్య, పి.రమాదేవి, నరసింహ చారి, సురేష్, మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తై బజార్ వసూలు చేయకూడదని గత పాలకవర్గం నిర్ణయించింది

## తైబజార్ బహిరంగ వేలం నిలిపివేయాలి

## పీర్జాదిగూడ మాజీ మేయర్ వెంకట్ రెడ్డి




**మేడిపల్లి, మార్చి 27 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలో 2025–26 సంవత్సరము గాను తై బజార్ రుసుము వసూలు చేసే హక్కును లీజు ఇచ్చుటకు నిర్వహించబడు బహిరంగ వేలం నిలిపివేయాలంటూ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అలాగే తనతో మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కలసి కమిషనర్ త్రిలేశ్వరరావుకు వినతి పత్రమును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వ్యాపారస్తులు వారి జీవనోపాధిని సాగిస్తూ వారు ఆర్థికంగా బలోపేతం కావాలని మానవతా దృక్పథంతో తైబజారు రుసుము వసూలు చేయకూడదని గతంలో తమ పాలకవర్గం తీర్మానించిందన్నారు. గతంలో తీసుకున్న నిర్ణయం మహిళలకు ఆర్థిక చేయూత నిచ్చిందన్నారు. గతంలో వేలం దక్కించుకున్న వ్యక్తులు నిర్దేశిత రుసుము కంటే అధిక మొత్తంలో రుసుము వసూళ్లకు పాల్పడేవారు దౌర్జన్యాలు అసాంఘిక శక్తుల అరాచకాలు శాంతి భద్రతలకు విఘాతంగా పరిణమించేవి. ఇలాంటి దుశ్చర్యలను అరికట్టడానికి మా పాలకవర్గం తైబజారు రుసుము వసూలు చేయకూడదని తీర్మానించిందన్నారు. బహిరంగ వేలం నిర్వహించకుండా నిలిపివేసి ఇతర మార్గాలను అన్వేషించవలసిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా అన్ని విషయాలు ఆలోచించి సానుకూల నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్లూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎదవల్లి రఘువర్ధన్ రెడ్డి, మనోరంజన్ రెడ్డి, జావిద్ ఖాన్, నిర్మల, ప్రభు, బాలరాజు, వెంకట్, యాసారం శ్రీనివాస్, పింగళి జోగి రెడ్డి, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ డివిజన్ పెండింగ్ కేసులపై సమీక్ష

## పోలీస్ కమిషనర్ డాక్టర్.బి.అనురాధ



**సిద్దిపేట, మార్చ్ 27 (నిఘా న్యూస్):** గజ్వేల్ డివిజన్ పోలీస్ అధికారులతో కమిషనర్ కార్యాలయంలో పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించి 2023, 2024, 2025 అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి ఏసిపి. సీఐలను, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఓపి ప్రకారం కేసుల పరిశోధన ఉండాలి. కేసులలో పరిశోధన పారదర్శకంగా ఉండాలి. ఫిర్యాదుదారుల మర్యాదకు భంగం కలిగించవద్దు, మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎస్ఓపి ప్రకారం కేసుల పరిశోధన ఉండాలి. కేసులలో పరిశోధన పారదర్శకంగా ఉండాలి. ఫిర్యాదుదారుల మర్యాదకు భంగం కలిగించవద్దు, మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి, ఫోక్సో క్రైమ్, ఉమెన్ కేసులలో నిందితులను వెంటనే అరెస్టు చేసి 60 రోజుల లోపు కేసు పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి, సిసిటిఎన్ఎస్ లో కేసులకు సంబంధించిన డేటా ప్రతిరోజు ఎంట్రీ చేయాలి. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి స్పీడ్ లేజర్ గన్ తో కేసులు నమోదు చేయాలి. దొంగతనాల కేసులలో అరెస్టు చేసిన నిందితులపై సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేయాలి, నేను సైతం ద్వారా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలకు జియో టాకింగ్ పూర్తి చేయాలి, క్రికెట్ బెట్టింగ్స్ పై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేయాలి. గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలి. గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలి. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలి, నేను సైతం సీసీ కెమెరాలను జియో టాకింగ్ చేయాలి. దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు చేపట్టాలి, రాత్రి సమయాలలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ అధికారులు సిబ్బంది నిరంతరంగా విధులు నిర్వహించాలి. డయల్ 100 కాల్ రాగానే వెంటనే రెస్పాండ్ అయి స్వార్థమైనంత త్వరగా సంఘటనా స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, ఇన్స్పెక్టర్లు సీఐలు సైదా, ముత్యం రాజు, లతీఫ్, మహేందర్ రెడ్డి, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, గజ్వేల్ డివిజన్ ఎస్ఐలు ఏట యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలి

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు




**మల్కాజిగిరి, మార్చ్ 27 (నిఘా న్యూస్):** జైబాపూ జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కోరారు. గురువారం మల్కాజ్గిరి ఆనంద్ బాగ్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ వీటిని ఇంటిఇంటికి వెళ్ళి ప్రజల్లో ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం ఎ ఫహీం, పిసిసి జనరల్ సెక్రెటరీ భాస్కర్, కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్, ఏ బ్లాక్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి , నాయకులు బీకే శ్రీనివాస్, గుండా నిరంజన్, రాందాస్ సంతోష్ రాజు ,ముదిరాజ్, బాబు, సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్, ప్రవీణ్, వినోద్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, ఉమేష్ సింగ్, నయీమ్ ఖాన్,ఫరీద్, ఇస్త్రారి, ఆశ, ప్రభ, రోజారమణి, శారద,లాస్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా

## మీర్పేట్ మాజీ కార్పొరేటర్ అనీల్ కుమార్ యాదవ్



**బాలాపూర్, మార్చ్ 27 (నిఘా న్యూస్):** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం మహిళలకు మీర్పేట్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనీల్ కుమార్ యాదవ్, జిల్లెల్ గూడ మాజీ ఎంపీటీసీ ఏనుగుల అనిత యాదవ్ స్వంత నిధులతో రంజాన్ కానుకలు అందజేశారు. స్థానిక 16వ డివిజన్ పాశ్ కాలనీలోని మసీదు దగ్గర జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ డిప్యూటీ మేయర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఏనుగుల అనిల్ కుమార్ మాట్లాడుతూ అన్ని వర్గాలతో మమేకమై నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేసిన మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి తమకు ఆదర్శమని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు కఠినమైన ఉపవాసం చేస్తారని, రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సిద్దాల లావణ్య, దోమలపల్లి ధనలక్ష్మి , ఉయ్యాల నవీన్ గౌడ్ , సిద్దాల పద్మ, మాజీ కోఆప్షన్ సభ్యులు రజాక్ , మాజీ టెంపుల్ డైరెక్టర్లు మేకల యాదగిరి, బోమ్మర బోయిన యాదగిరి ముదిరాజ్ , జ్ఞానేశ్వర్ చారి, కాంటెస్టడ్ కార్పొరేటర్ బొమ్మకంటి దయానంద్ ముదిరాజ్, నియోజకవర్గం బీఆర్ఎస్ మహిళా ప్రధాన కార్యదర్శి గీత, మహిళా అధ్యక్షురాలు జమాల్ పుర్ సునీత, సినియర్ మహిళా నాయకురాలు నిర్మలా రెడ్డి, పార్టీ సోషియల్ మీడియా వీరు రెడ్డి, నాయకులు దండు మహేందర్, మామిడి సుదర్శన్ రెడ్డి, బలరామ్, సత్యం, వెంకటేశ్ కురుమ , ముస్లిం మత పెద్దలు మహ్మద్ ఆలీ, గుంషావళి, గులామ్ మహ్మద్, మాహీద్ బషీరాబి, శాయరా తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి డీసీపీని సన్మానించిన ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం నేతలు



**భువనగిరి, మార్చ్ 27 (నిఘా న్యూస్):** భువనగిరి నూతన డిసిపి ఆకాంక్ష యాదవ్ ను సన్మానించిన బట్టు రామచంద్రయ్య, కొడాలి వెంకటేష్ బీసీ విద్యార్థి సంఘం నేత మోదీరాందేవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ అగ్రవర్ణ పేదలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, త్వరలో ఎలక్షన్స్ ఉన్నందున రాజకీయ ఒత్తులకు లోన్అవుతున్న గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని మత్తు పదార్థాలు విక్రయిస్తున్న ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డాల్ఫిన్ హొటల్ స్వర్ణ గిరి రోడ్డు క్రాస్ వద్ద ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య సామాజికవేత్త కొడారి వెంకటేష్,ఎడ్ల మహాలింగం, శరత్ యాదవ్, ధనంజన్న, వట్టెం మధు,సాయిరాం, శంకర్,వంశీ, హరికృష్ణ గౌడ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**ఆళ్లగడ్డ, మార్చి 27 (నిఘా న్యూస్):** ఆళ్లగడ్డ మండలం పాత కందుకూరు గ్రామానికి చెందిన బి.క్రిష్ణవేణి అను భాధితురాలికి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద్వారా మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.49,665 వేల చెక్కును మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఆశ్రయించిన బాధితురాలు క్రిష్ణవేణికి సీఎం చంద్రబాబు మంజూరు చేసిన చెక్కును తాను అందజేయడం జరిగిందని అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో పాస్టర్ మృతి



**ఉప్పల్, మార్చి 27 (నిఘా న్యూస్):** ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికుల వివరాలు, పోలీసుల కథనం ప్రకారం రన్నింగ్ లో ఉన్న బైక్ ను నవత ట్రాన్స్పోర్ట్ కు చెందిన లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్ రైడర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు జోసెఫ్ గా పోలీసులు గుర్తించారు. మేడ్చల్ జిల్లా కొర్రెండులోని చర్చిలో ఫాస్టర్ గా పనిచేస్తున్నట్లుగా తెలుస్తోంది. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి మార్చురీకి తరలించారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మజీద్



**రామన్నపేట, మార్చి 27(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది ఎండి మజీద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని చీఫ్ ఎలక్షన్ అధికారి వై. కృష్ణారెడ్డి, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ దంతూరి సత్తయ్య రామన్నపేట బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారులుగా నిర్వహించి వారు అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ బాడీ ఎన్నికకు ఆమోదం తెలిపారు. రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎండి మజీద్, ఉపాధ్యక్షులుగా యాదాసు యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా జి. మొగిలయ్య, జాయింట్ సెక్రటరీగా సంగిశెట్టి బాలరాజు, కోశాధికారిగా బి. డేవిడ్. గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కార్యదర్శిగా బి. దినేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ లుగా ఎల్లా శ్రీశైలం, నోముల స్వామి, కూనూరు శ్రీనివాస్, గుంటోజు కనక చారి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. రామన్నపేట న్యాయవాదులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన బార్ అసోసియేషన్ సభ్యులకు నూతన అసోసియేషన్ అధ్యక్షులు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్




**గన్నేరువరం, మార్చి 27 (నిఘా న్యూస్):** తమ హయాంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఛలో అసెంబ్లీ వెళ్లకుండా మండలంలోని మాజీ బీఆర్ఎస్ సర్పంచులను పోలీసులు ముందస్తుగా చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు తీగల మోహన్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ సర్పంచ్ లపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష పూరితంగా వివరిస్తుందన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని అడిగితే నిర్బంధించడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచ్ లు గంప మల్లీశ్వరివెంకన్న, పుల్లెల లక్ష్మి, శారద ఉన్నారు.



హిమాయత్ నగర్ డివిజన్ లో ని పలు ప్రాంతాల్లో కార్పొరేటర్ మహాలక్ష్మి గౌడ్ గురువారం పర్యటించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని కార్పొరేటర్ జిహెచ్ఎంసి సిబ్బందిని పిలిపించి వారితో ఆయా ప్రాంతాల్లోని వరద నీటి కాలువల్లో పేరు పోయిన మట్టిని, చెత్తాచెదారాన్ని శుభ్రం చేయించారు. వర్షాకాలం రోడ్లపై, బస్తీలు, కాలనీల్లో వరద నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్ రాజేంద్రప్రసాద్, నవీన్ జైస్వాల్ సందీప్, శేఖర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

-అంబర్ పేట్, మార్చ్ 27 (నిఘా న్యూస్):

## దొడ్డి కొమురయ్య జయంతి కమిటీ సభ్యుడిగా డా.ఏలేందర్



**మోత్కూరు, మార్చి 27 (నిఘా న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య జయంతిని ఏప్రిల్ 3న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది. ఈ కమిటీలో యాదాద్రి జిల్లా మూట కొండూరు మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ కంకల ఏలేందర్ ను దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవ కమిటీ సభ్యునిగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తనవంతు పాత్ర పోషించినందుకు ఉత్సవ కమిటీ సభ్యునిగా ప్రభుత్వం నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు ,బిసి సంక్షేమ సంఘానికి,కురుమ సంఘానికి కృతజ్ఞతలు తెలిపాడు. నాకు అప్పగించినందులకు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు.

## కార్మికుల బకాయిలు చెల్లించండి




**విశాఖపట్నం, మార్చి 27 (నిఘా న్యూస్):** పరవాడ ఫార్మసిటీలో సాయినాథ్ లైఫ్ సైన్స్ యాజమాన్యం అకారణంగా ముందస్తు అనుమతి లేకుండా పారిశ్రామిక వివాదాల చట్టాన్ని ఉల్లంఘిస్తుందని గురువారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్మికుల బకాయి వేతనాలు చెల్లించకుండా మొండిగా వ్యవహరిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు.

## బాపూనగర్ లో చలివేంద్రం ప్రారంభం




**అంబర్ పేట, మార్చ్ 27 (నిఘా న్యూస్):** వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి అంబర్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సిద్దార్థ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బాపు నగర్ లోని పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది వేసవికాలం ప్రజల దాహార్తి తీర్చడానికి డివిజన్ లో తన వంతుగా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు లవంగం అంజనేయులు, ఆకుల మల్లేష్, నజయ్ ముదిరాజ్, నరేంద్ర ముదిరాజ్, మహేష్ గౌడ్, సురేష్ ముదిరాజ్, దశరథ్, రాజేష్, కాశీ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మీర్పేట్ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు తిరుపతయ్య



**బాలాపూర్, మార్చ్ 27 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసాన్ని పథకాన్ని అర్హులైన అభ్యర్థులందరూ ఉపయోగించుకోవాలని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు, ఇందిరమ్మ హౌసెస్ కోఆర్డినేటర్, కాంగ్రెస్ నాయకుడు కామోజీ తిరుపతయ్య ఓ ప్రకటనలో తెలిపారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు ఆరు వేల కోట్ల సబ్సిడీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ పథకానికి అర్హులైన వారి ఏప్రిల్ 5 వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి కల్పించలేక మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ, స్వయం ఉపాధి కల్పించేందుకు కొత్త పథకాలు రూపొందించి అమలు చేస్తుందని అన్నారు.

# నీటి నిలువలను కాపాడుకోవాలి

### సేవ్ వాటర్ సేవ్ లైఫ్: కార్పొరేటర్ గీత



**చిలుకానగర్, మార్చి 27 (నిఘా న్యూస్):** వరల్డ్ వాటర్ డే ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ వాటర్ వర్క్స్ అధికారులు జిఎం సంతోష్ కుమార్, డీజీఎం రజనీకాంత్ రెడ్డితో కలిసి బ్యాంక్ కాలనీలోని జోషి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులతో సేవ్ వాటర్ సేవ్ లైఫ్ ర్యాలీ నిర్వహించారు. కార్పొరేటర్ కార్యాలయం నుండి రాఘవేంద్ర నగర్ కాలనీ, బాలాజీ ఎంక్లేవ్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి కాలనీలలో ఉన్న ఇంకుడు గుంతల మరమ్మత్తు, వాటిని శుభ్రపరచి అందులో ఇసుక నింపడం జరిగింది. ఎన్జీవో మరి ఫౌండేషన్ (మోడ్రన్ ఆర్కిటెక్స్ ఫర్ రూరల్ ఇండియా)వారు ఇంకుడు గుంతల మరమ్మత్తులకు కావలసిన ఇసుకని ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో కార్పొరేటర్ గీత, జలమండలి జిఎం సంతోష్ కుమార్, కాలనీ సభ్యులు మాట్లాడుతూ ప్రజలు నీటి నిలువలు చేసుకోకపోతే మునుముందు మనుషుల మనుగడ భూమిపైన కష్టంగా మారుతుందని అన్నారు. భూమి పైన గాలి ఎంత ముఖ్యమో నీరు కూడా అంతే ముఖ్యమని, అదేవిధంగా ప్రతి ఒక్కరూ నీటి నిల్వలు కాపాడుకునే విషయంలో ప్రతి ఇంటి దగ్గర ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీలలో ఉన్న ఇంకుడు గుంతలను ప్రతినిత్యం మరమ్మత్తులు చేసుకుంటూ వాటిని కాపాడుకోవాలని, ముఖ్యంగా ప్రజలు భాగస్వామ్యం ఉంటేనే ఏ ప్రభుత్వమైనా ఎటువంటి కార్యక్రమాన్ని అయినా విజయవంతంగా చేపడుతాదని దానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ప్రజలు నీటి నిలువలని కాపాడుకునే విషయంలో అత్యంత ముఖ్యమైనదని అన్నారు. ముఖ్యంగా స్కూల్ లలో పిల్లలకు నీటి నిలువ ప్రాముఖ్యతను అనునిత్యం తెలియజేస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, ఫోటో బాలు, అల్లిబిల్లి మహేందర్, మార్క శీను, శ్యామ్, కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి ,కౌశిక్, కాలనీ అసోసియేషన్ సభ్యులు రమణ గుప్తా, ఉదయ్, సోమేశ్, కేశవరెడ్డి, శ్రీధర్, కృష్ణమూర్తి,కెనడి, శ్రీనివాస చారి, సిద్దేశ్వర్, సత్యనారాయణ రెడ్డి, మారి ఫౌండేషన్ కోఆర్డినేటర్ వెంకన్న, జోషి విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ జగదీష్ జోషి, అరవింద్ జోషి, జోషి విద్యా నికేతన్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్టీసీ సర్వీసులను పునరుద్ధరించండి

### ఆర్టీసీ రీజినల్ మేనేజర్ పవిత్రను కలిసి వినతి పత్రం అందజేసిన టిఆర్ఎస్ నేతలు



**అల్వాల్, మార్చ్ 27 (నిఘా న్యూస్):** నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో అవసరమైన ఆర్.టి.సి బస్సు సర్వీసులను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ కార్పొరేటర్ కోరారు. గురువారం రీజినల్ మేనేజర్ పవిత్రను కలిసి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చాలా సార్లు ఆర్.టీ.సి సమస్యల పై వినతిపత్రాలు ఇచ్చారన్నారు. ఈ నెల 19వ తేదిన శాసన సభ సమావే శాల సందర్భంగా మరోసారి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు మెరుగైన ఆర్.టీ.సి సేవలను అందించాలని కోరామని చెప్పారు. అవస రమైన చోట ఆర్.టీ.సి కొత్త బస్సు రూట్లను ప్రారంభించా లని, నిలిపి వేసిన ఆర్.టీ.సి బస్సు రూట్లనూ పునరుద్ధరించాలని, కొత్త బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోరినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన ఆర్టీసి అధికారులు మాట్లాడుతూ శాఖ పరమైన సమీక్ష సమా వేశం నిర్వహించి మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్ పరిధిలోని సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కు హామీనిచ్చారు. ఈ కార్యక్ర మంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి రెడ్డి, మచ్చ బొల్లారం కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, సీనియర్ నాయకులు డోలి రమేష్, అనిల్ కిషోర్, రాము యాద వ్, యాదగిరి గౌడ్, భాగ్యా నంద్, సాయిగౌడ్, శరణగిరి, రాజేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# కింగ్ కోటి ఆసుపత్రి వైద్య సేవలు ప్రశంసనీయం



### కాయకల్ప బృందం సభ్యులు

**హైదరాబాద్, మార్చి 27 (నిఘా న్యూస్):** నగరంలోని పెద్ద ఆసుపత్రులైన గాంధీ, ఉస్మానియా, నీలోఫర్, ఈ ఎన్.టి ఆసుపత్రి తర్వాత క్రమంలో కింగ్ కోటి జిల్లా హైదరాబాద్ ఆస్పత్రి ఒకటి కావడం విశేషం. నగరంలోని కింగ్ కోటి హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి కాయకల్ప ఎంపికలో భాగంగా కాయకల్ప బృందం సభ్యులు తాండూరు మాతా శిశు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఆర్. ఎం.ఓ.డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, తాండూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్.ఎం.ఓ.డాక్టర్ ఆనంద్ గోపాల్ రెడ్డి వారి బృందం సభ్యులైన సీనియర్ నహయకులు శ్రీధర్ గౌడ్ పర్యటించి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్, ఆర్ ఎం ఓ డాక్టర్ సాధన తో కలిసి ఆసుపత్రిలోని వైద్య సేవలు అందుతున్న వివిధ వైద్య విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలోని అన్ని వైద్య విభాగాలలో జాతీయ నాణ్యత ప్రమాణాలతో కూడిన వైద్య సేవలు రోగులకు అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఓపి వైద్య విభాగంలో, అత్యవసర వైద్య చికిత్స విభాగంలో, మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో, సర్జరీ విభాగంలో, అన్ని వైద్య విభాగాలలో ప్రభుత్వ వైద్యశాఖ ఉన్నత అధికారుల సూచనల ప్రకారం రోగులకు జాతీయ నాణ్యత ప్రమాణాలతో కూడిన వైద్య సేవలు అందుతున్నాయని పరిశీలనలో తేలిందని వారు వివరించారు. అదేవిధంగా పరిశుభ్రత విషయంలో సైతం ఆసుపత్రి పరిసరాలు అన్ని పరిశుభ్రంగా ఉన్నాయని కితాబిచ్చారు. ఇదే నివేదికను సిద్ధం చేసి, సిద్ధం చేసిన నివేదికను వైద్యశాఖ ఉన్నత అధికారులకు సమర్పిస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాయకల్ప బృందం సభ్యులు, ఆసుపత్రి డాక్టర్లు, ఆసుపత్రి వైద్య సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# తాను చదివిన పాఠశాలకు కంప్యూటర్లు అందజేత

### ముస్తాబాద్ జడ్పీ పాఠశాల పూర్వ విద్యార్థి శ్రీనివాస్



**ముస్తాబాద్, మార్చి 27 (నిఘా న్యూస్):** చదువుకున్న పాఠశాలకు ఏదైనా చేయాలనే తపన సేవాగుణంతో కంప్యూటర్ టేబుల్స్ వితరణ చేశారు. వివరాల్లోకి వెళ్తే రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన జూకూరి శ్రీనివాస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించి మంచి స్థాయిలో స్థిరపడ్డారు. చాలాకాలం తర్వాత వచ్చిన టి ఫైబర్ ప్రాజెక్ట్ స్టేట్ హెడ్ శ్రీనివాస్ ఈ మధ్యన,వారి సోదరుడు జూకూరి శ్రీధర్ తో ప్రభుత్వ పాఠశాలకు వచ్చిన సందర్భంలో విద్యార్థులు క్రింద కూర్చొని కంప్యూటర్ నేర్చుకుంటున్న విషయాన్ని గ్రహించి, సహృదయంతో తను చదివిన పాఠశాలకు దాదాపు 20 వేల విలువైన 10 కంప్యూటర్ టేబుళ్లను వితరణ చేయడం జరిగింది. బాగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు శ్రీనివాస్ ఈ సందర్భంగా సూచించారు. విద్యార్థుల పరిస్థితిని స్వయంగా పరిశీలించి, అవసరాన్ని గుర్తించి కంప్యూటర్ టేబుళ్ళను వితరణ చేసిన జూకూరి శ్రీనివాస్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురభి రాధా కిషన్ రావు ఉపాధ్యాయ బృందం ధన్యవాదాలు తెలియజేశారు. కంప్యూటర్లు నేర్చుకోవడానికి వసతులు చేకూర్చడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# వైకాపా నుండి తెలుగు దేశంలో చేరికలు



**పెదపూడి, మార్చి 27 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం రామేశ్వరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు రామేశ్వరం గ్రామ ఉప సర్పంచ్ గొల్ల వీర వెంకట సత్యనారాయణ, కొంతమంది నాయకులు వైకాపా వీడి తెదేపా జెండా కప్పుకున్నారు. అనపర్తి మండలం రామవరంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో అనపర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి తెలుగుదేశం కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి తమ గ్రామం అభివృద్ధి కోసం పార్టీ మారామని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధిని కొనియాడారు. గ్రామ ఉపసర్పంచ్ తో పాటు వార్డ్ మెంబర్ వానపల్లి శివగంగ,మహాలక్ష్మి టెంపుల్ ఛైర్మన్ కోలా లోవ ప్రసాద్ తదితరులు చేరారు. వీరి వెంట మాజీ జడ్పీటీసీ నూరుకుర్తి వెంకటేశ్వరరావు, రామేశ్వరం ఎన్డిఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అంబర్ పేట రెడ్ బిల్డింగ్ ప్రాంతంలో సంచరించే ఓ ఆవు గొంతులో గుర్తు తెలియని వస్తువు ఇరుక్కుంది. దీంతో గత రెండు రోజులుగా ఆవుకు తిండి తిప్పలు లేక అది తీవ్ర అస్వస్థతకు గురై అపస్మారక స్థితికి చేరుకుంది. ఈ విషయాన్ని గమనించిన స్థానిక ప్రజలు జిహెచ్ఎంసి వెటర్నరీ విభాగం అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు సమాచారం అందుకున్న వెటర్నరీ సిబ్బంది వెంటనే రెడ్ బిల్డింగ్ ప్రాంతానికి చేరుకుని ఆవు గొంతు లోపల ఇరుక్కున్న వస్తువును తొలగించేందుకు ప్రయత్నించినప్పటికీ అది సాధ్యం కాలేదు. దీంతో సిబ్బంది ఆవుకు ఇంజక్షన్ ఇచ్చి గ్లూకోస్ పెట్టి సపర్యలు చేయడంతో కొద్దిసేపటికి అది కోలుకుంది. ఈ సందర్భంగా వెటర్నరీ సిబ్బంది మాట్లాడుతూ ఆవు పూర్తిగా కోలుకునేంత వరకు వైద్య సేవలు అందిస్తామని చెప్పారు.

-అంబర్ పేట, మార్చ్ 27 (నిఘా న్యూస్):

## రామవరం హైవే పై చలివేంద్రం ప్రారంభం



**జగ్గంపేట, మార్చి 27 (నిఘా న్యూస్):** జగ్గంపేట మండలం రామవరం నేషనల్ హైవేపై మండపాక వెంకటేశ్వరరావు శేషారత్నం దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకుని కీర్తిశేషులు మండపాక కన్నబ్బాయి మెమోరియల్ చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వేసవి కాలంలో జాతీయ రహదారిపై ప్రయాణించే వాహదారులకు, ప్రయాణికులకు దాహార్తి తీర్చాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ స్ఫూర్తితో ప్రతి సంవత్సరం నా తండ్రి పేరిట చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ చల్లని శుద్ధి చేసిన మంచినీళ్లు అందించడం జరుగుతుందని అందులో భాగంగా గురువారం చలివేంద్రాన్ని ప్రారంభించమని తెలియజేశారు. కార్యక్రమంలో రామవరం మాజీ సర్పంచ్ మండపాక వెంకటాచలం (చిన్న) దాట్ల సుబ్బరాజు, మండపాక చిన్నబాబు,టిడిపి యువనేత మండపాక శశి కుమార్, సంకా భక్తుల శ్రీనువాసు, పాలాడి వెంకన్న బాబు, చల్లా బత్తుల రామకృష్ణ, మండపాకఅనిల్ కుమార్,శివ తదితరులు పాల్గొన్నారు.

## నాగారం పాఠశాలను సందర్శించిన ఎంఈఓ




**వలిగొండ, మార్చి 27 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం నాగారం ఉన్నత పాఠశాలను మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ సందర్శించి విద్యార్థుల విద్య ప్రమాణాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. విద్యార్థులను అభినందిస్తూ ఏడవ తరగతి విద్యార్థులకు జామెట్రీ బాక్స్ బహూకరించడం జరిగింది. భవిష్యత్తులో కూడా తన వంతు సహకారం ఉంటుందని విద్యార్థులు వీటిని ఉపయోగించుకోవాలని, ఉన్నత విద్యను అభ్యసించాలని, విద్యకు, ఆటలకు, అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీవనజ్యోతి, ఉపాధ్యాయులు గులాం జిలాని, జి. స్వామిరాజు, ఉపాధ్యాయునిలు పాల్గొనడం జరిగింది.

## సర్ మౌంట్ స్కూల్లో సైన్స్ విజ్ఞాన వేదిక




**ఉప్పల్, మార్చి 27 (నిఘా న్యూస్):** విజ్ఞాన సమూపార్జనలో సైన్స్ అనేది చాలా ముఖ్య పాత్ర పోషిస్తుందని ధర్మాట్ విద్యార్థులు సైన్స్ఫేర్ ద్వారా రుజువు చేశారు. సర్ మౌంట్ పాఠశాలలో స్పైన్ స్పెక్ట్రా లో విద్యార్థులు చేసిన సైన్స్ ప్రాజెక్ట్స్ అతిథులని మంత్రముగ్ధుల్ని చేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తస్మా స్టేట్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ పిల్లలు చేసిన ప్రతి ప్రాజెక్ట్ ఆలోచించే విధంగా ఉన్నాయని పిల్లలు వాళ్ళ వయసుకు మించిన ప్రాజెక్టులు చేశారని అభినందించారు. ఇందులో ముఖ్యంగా హాస్టల్లో ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్న విద్యార్థులకు దాని ద్వారా వచ్చే సైరన్ ని క్రియేట్ చేసి ఆత్మహత్యల నివారించవచ్చని ప్రాజెక్టును తనను బాగా ఆకర్షించిందని తెలిపారు. పాఠశాల చైర్మన్ బాణాల విజేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్ మొచింట్ లో పిల్లలు ప్రతిదీ ఇష్టంగా చేస్తారని దానికి తగినట్టు స్కూల్ వాతావరణం సృష్టిస్తామని తెలిపారు. పిల్లలు వారి కనే కలలకు భవి పిల్లలు వాళ్ళ కలలు కనే భవిష్యత్తుకు బాటలు తమ పాఠశాల ద్వారా వేస్తామని దానికి తగినంత ఛాయ శక్తులకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటి తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ సెక్రటరీ కే రామిరెడ్డి, ట్రస్మా డిస్టిక్ ప్రెసిడెంట్ నాగరాజు, తస్మా స్టేట్ జాయింట్ సెక్రటరీ ఎండి షేక్ మదర్, తోటి కరస్పాండెంట్లు దంసాగర్ సార్, అల్తాఫ్, సత్యనారాయణ, రాజు, పాఠశాల డైరెక్టర్ సభారెడ్డి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొని సైన్స్ పెక్ట్రాని విజయవంతం చేశారు.



అంబర్ పేట్ డివిజన్ ప్రేమ్ నగర్ లో కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలో డ్రైనేజీ మ్యాన్ హోల్స్ పాడైపోయినట్లు స్థానిక ప్రజలు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులు, సిబ్బందితో మాట్లాడి వీలైనంత త్వరగా డ్రైనేజీ మ్యాన్ హోళ్లకు మరమ్మతులు చేయాలని, మూతలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంతోష్, చారి,మమత, భూలక్ష్మి,శోభ మౌనిక,శోభ,నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట్, మార్చ్ 27 (నిఘా న్యూస్):*

## కేటీఆర్ సేనపై అసత్య ప్రచారం తగదు




**ముస్తాబాద్, మార్చి 27 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో కేటీఆర్ సేన ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు చేసిన కేటీఆర్ సేన అధ్యక్షుడిపై చేసిన నిరాధారమైన,అసంబద్ధమైన ఆరోపణలను కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్ తీవ్రంగా ఖండించారు. ఒక మండల అధ్యక్షుడి హోదాలో ఉండి ఆధారాలు లేకుండా నిరాధారంగా మాట్లాడటం అవగాహన రాహిత్యమని అసత్య ఆరోపణలు మానుకోవాలని పేర్కొంటూ మరొక కేటీఆర్ సేన గురించి దుష్ప్రచారం చేస్తే బాగుండదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అస కేటీఆర్ సేన గ్రామ అధ్యక్షులు సురేష్, కోదూరి మనీష్, శేఖర్ చారి, కరణ్, నరేష్, రాజు రాజేష్, గణేష్, చారి తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరు వైసిపి కన్వీనర్ గా బాలాజీ నాయుడు



**పలమనేరు, మార్చి 27 (నిఘా న్యూస్):** పలమనేరు రూరల్ మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ గా మండిపేట కోటూరు చెందిన బాలాజీ నాయుడును ఎన్నిక చేసినట్లు గురువారం పలమనేరు వైఎస్ఆర్ సీపీ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా బాలాజీ నాయుడు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ ఆదేశాల మేరకు పలమనేరు రూరల్ మండలం కన్వీనర్ గా ఎంపిక చేశారని పేర్కొన్నారు. తనపై నమ్మకముతో వైయస్ఆర్సీపీ కన్వీనర్ గా ఎన్నిక చేసిన, మాజీ ముఖ్యమంత్రి, జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్టానం నమ్మకంతో తనపై పెట్టిన బాధ్యతను ఎక్కడా వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు ప్రజలతో మమేకమై ముందుకు నడిపించడానికి కృషి చేస్తానన్నారు. నిస్వార్థంతో కష్టపడి వైయస్ ఆర్సీపీని మండలంలో నలుమూలల తీసుకెళ్లి కొత్త కార్యకర్తలు, సభ్యత్వాలు పెంపొందిస్తానని ధీమా వ్యక్తం చేశారు. బాలాజీ నాయుడు కన్వీనర్ గా ఎంపికైన సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

## బాధిత కుటుంబానికి బీమా సొమ్ము అందజేత



**పెబ్బేరు, మార్చి27 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో గత సంవత్సరం క్రితం గ్రామానికి చెందిన మండ్ల కురుమయ్య (44) ఎల్ఐసి వనపర్తి బ్రాంచ్ సలహాదారు మందడి చిరంజీవికి ఎల్ఐసి పాలసీ చేసుకోవడం జరిగింది. కొన్ని అనివార్య కారణాల వల్ల జనవరి నెలలో చనిపోవడం జరిగింది. మృతుడు ఎల్ఐసి పాలసీ తీసుకోవడం వల్ల ఎల్ఐసి సంస్థ ద్వారా ఇన్సూరెన్స్ డబ్బులు 2 లక్షల 40వేల రూపాయలు మృతుడి భార్యకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్ఐసి సలహాదారు మందడి చిరంజీవి మాట్లాడుతూ ఎల్ఐసి బీమా చేయడం ద్వారా మీ కుటుంబానికి రక్షణగా ఎల్ఐసి సంస్థ ఉంటుందని ఏ సమయంలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు కాబట్టి, బీమా రూపంలో, ప్రతి కుటుంబానికి ఎల్ఐసి అండగా ఉంటుందని కావున ప్రతి ఒక్కరూ ఎల్ఐసి పాలసీ తీసుకొని మీ కుటుంబానికి రక్షణగా ఉండాలని కోరారు.

# సేంద్రీయ వ్యవసాయంతో అధిక లాభాలు

### వరి, కూర గాయలు,పంటల పరిశీలన

### ఏటీఎం,5 లేయర్, మోడల్స్ సందర్శన





**బెల్లంకొండ, మార్చి 27 (నిఘా న్యూస్):** జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ అమల్లో భాగంగా గుంటూరులో మూడు రోజుల పాటు ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నాగిరెడ్డిపాలెం, చంద్రాజుపాలెం,కందిపాడు గ్రామాల్లోని ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్నటువంటి వరి, దొండ, పంట పొలాలు,ఏటీఎం,5 లేయర్ మోడల్ను రాష్ట్రస్థాయి వెలుగు వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవసాయ శాఖ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు డిఆర్డిఏ డిపిఎమ్స్ వ్యవసాయ శాఖ మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ సంయుక్త ఉప సంచాలకులు పల్నాడు జిల్లా బెల్లంకొండ మోడల్ మండలంలోని వ్యవసాయ, వెలుగు, అనుబంధ శాఖల వివిధ జిల్లా అధికారులు గురువారం సందర్శించారు. ఈ కార్యక్రమానికి స్టేట్ రిసోర్స్ పర్సన్ రామచంద్రరావు, పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమల కుమారి అధ్యక్షతన నిర్వహించారు. నాగిరెడ్డి పాలెం గ్రామంలోని టీ. మాధవి అనే రైతు ప్రకృతి వ్యవసాయ విధానంలో పండిస్తున్న వరి పంట లో 5 అడుగుల వెడల్పు గట్టు (%ూ%)ఆకారంలో చేసి గట్లపై ఆకుకూరలు, పండ్ల మొక్కలు, బంతి, అంతర్ పంటలు వేయటం ద్వారా అతను ఆదాయం వచ్చి, ఖర్చు తగ్గి అధిక దిగుబడి పొందారని వివరించారు. అదేవిధంగా రసాయన పద్ధతిలో పండించిన వరి పంటల నాణ్యత తగ్గి, దిగుబడి కూడా తగ్గిందని బృందానికి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే. అమలుకుమారి తెలియజేశారు. కే జ్యోతి ఏటీఎం మోడల్ లో 21 రకాల దుంప, ఆకుకూరలు, కూరగాయలు, తీగజాతి వేసినటువంటి (ఎనీ టైం మనీ) మోడల్ నెలకు 12 వేల రూపాయలు ఆదాయం వచ్చిందని, అదేవిధంగా ఆరోగ్యకరమైన ఉత్పత్తులు మా కుటుంబంతో పాటు గ్రామంలోని రైతులకు కూడా ఉత్పత్తులు అందజేయటం జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలోని( ఎన్ పి ఎం ) ప్రకృతి వ్యవసాయ వనరులు విక్రయ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాల, ఈ సూత్రాలు రైతులు తమ పొలంలో పాటిస్తే భూమి ఆరోగ్యంగా ఉండి పంట దిగుబడి కూడా పెరుగుతుందని, వచ్చిన అధికారులకు వివరించారు. అదేవిధంగా ఘన జీవామృతం , ద్రవ జీవామృతం, బీజామృతం, విత్తన గుళికలు లైవ్ లో తయారుచేసి వాటి ఉపయోగాల గురించి, సలహాలు సూచనలు ఇచ్చారు. నాగిరెడ్డి పాలెంలోని రైతు సేవా కేంద్రం నందు ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రాన్ని పరిశీలించి, మహిళా సంఘాల ద్వారా గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటిస్తున్నటువంటి గ్రామ సమైక్య సంఘ సభ్యులతో వారు పండిస్తున్నటువంటి పంటలు, పెరటి తోటలు, పలు అంశాలపై ముఖాముఖి చర్చించడం జరిగింది. చంద్రాజుపాలెం గ్రామంలోని రైతు జగన్నాథం ప్రకృతి వ్యవసాయ విధానంలో 5 లేయర్ మోడల్ లో పండిస్తున్నటువంటి పలు రకాలైన పండ్ల జాతి, దుంప జాతి,ఆకుకూరలు, సందర్శించి రైతుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కందిపాడు గ్రామంలో మిట్టల నాగ మల్లేశ్వరరావు ప్రధాన పంట దొండ అంతర పంటలుగా టమాట బీర దోస వేయడం జరిగింది. దీని ద్వారా రైతుకు నిరంతర ఆదాయం లభిస్తుంది. అదేవిధంగా ప్రధాన పంట వేసే ముందు రైతులు పీఎండిఎస్ 31 రకాల విత్తనాలు వేసి 45 రోజుల తర్వాత దున్ని ప్రధాన పంట సాగు చేయటం వలన భూమిలో సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది ప్రధాన పంటకు కావలసిన సూక్ష్మ పోషకాలు అందించి పంట ఆరోగ్యంగా ఉండి రైతులు అధిక దిగుబడులు కూడా పొందుతారని ఈ విధంగా రైతులు పంటలను సాగు చేస్తున్నారని ప్రకృతి వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం ప్రేమ్ రాజ్,మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య, జిల్లా డివిజన్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మూడు చింతలపల్లిలో ఘనంగా మల్లన్న కళ్యాణం



**శామీర్ పేట, మార్చి 27 (నిఘా న్యూస్):** మూడుచింతలపల్లి మండల పరిధిలోని కేశవరంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ వారి స్వగృహంలో శ్రీ శ్రీ శ్రీ మల్లన్న కళ్యాణ్ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి పలువురు నాయకులతో కలిసి హాజరై మల్లన్న స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు శామీర్ పేట్ మండల మాజీ జెడ్పీటీసీ పోలోమొల్ల బాలేశ్, మూడుచింతలపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, కీసర మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల కృష్ణ యాదవ్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తుంకి బిక్షపతి, రేగు రాజు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు బండి జగన్నాథం, గడ్డం రమేష్, మాజీ సర్పంచ్ కంతం కృష్ణా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్లు వంగ లక్ష్మారెడ్డి, తుంకి రమేష, తుము వేణు, మేడ్చల్ మాజీ కౌన్సిలర్ చాప రాజు, నాయకులు కోవురి విశ్వేశం, జెర్రిపోతుల నరసింహులు, గురిజాల బాబు, వజ్జల శేశాంత్, కీసరి భాను చందర్, వెంకటేశ్, ఎలకుర్తి భాను చందర్, కత్తి భరత్ తదితరులు పాల్గొన్నారు.




యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి డీసీపి ఆకాంక్ష యాదవ్ ని కలిసిన వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి కలిసి శాలువా కప్పి సన్మానం చేశారు.

*-వలిగొండ, మార్చి 27 (నిఘా న్యూస్):*

## బెల్లంకొండ ఉప సర్పంచ్ గా షేక్ అబ్దుల్ రజాక్



**బెల్లంకొండ, మార్చి 27 (నిఘా న్యూస్):** బెల్లంకొండ పంచాయితీ ఉప సర్పంచ్ గా తొమ్మిదవ వార్డ్ మెంబర్ కొండవిటి షేక్ అబ్దుల్ రజాక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి గిరి వెంకటరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం గ్రామంలో 14 వార్డు మెంబర్లు ఉండగా 12 మంది హాజరు అయ్యారు. అని వారిలో 9 వార్డు కొండవిటి షేక్ అబ్దుల్ రజాక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఆయన తెలిపారు.అనంతరం ఉప సర్పంచ్ కు ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు అభినందించారు.

## వెలువర్తిలో ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం



**వలిగొండ, మార్చి 27 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పాలకమండలి గురువారం దేవస్థానం ఆవరణలో దేవాలయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఇనిస్పెక్టర్ వెంకటలక్ష్మి, శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డిలు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం నూతన పాలకమండలి కృషి చేయాలని దేవాలయంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే శ్రీరామనవమి, శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం తదితర కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి దేవాలయ ప్రతిష్టను పెంచాలని ఈ సందర్భంగా వారు కోరారు. అనంతరం చైర్మన్ గంజి అశోక్, డైరెక్టర్లుగా ఎడవెల్లి శివలక్ష్మి, రవ్వ నరేందర్, కల్వల లింగస్వామి, మల్లం హరిప్రసాద్, పోగులకొండ ఆదిత్య శర్మ లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి, గ్రామ మాజీ సర్పంచ్ పసల అన్నా మేరీ శౌరి, బత్తెపు అంజయ్య, మల్లం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎడవెల్లి సత్తమ్మ యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ కల్కూరి చంద్రయ్య, వలిగొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉక్కుర్తి చంద్రయ్య, బూడిద పాపయ్య, బూడిద బిక్షమయ్య, ఎడవల్లి మల్లేశం, పరకాల ముత్యాలు, పిట్టల గణేష్, నానమాల ఉప్పలయ్య, గంజి రామకృష్ణ, చిట్టోజు వెంకట నారాయణ చారి, సీత శంకర్, బొమ్మ నరసింహ, కొడితల విజయ, బూడిద సుగుణమ్మ నరసింహ, ఎడవల్లి నరసింహ, కడవేరు యాదగిరి, వేముల మణికాంత్, చేగూరి హరిప్రసాద్, బొడిగ చంద్రమౌళి, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులుగా లింగారెడ్డి



**ధర్మపురి, మార్చి 27 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం నందిమేడారం జూనియర్ సివిల్ కోర్ట్ అడ్వకేట్స్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులుగా గడ్డం.లింగారెడ్డి వైస్ ప్రెసిడెంట్ గా భీసవేని మల్లీశ్వరి,జనరల్ సెక్రెటరీగా ఈదుల ప్రదీప్ రెడ్డి,జాయింట్ సెక్రటరీగా పురాణం సందీప్ కుమార్,ట్రెజరర్ గా ఆకారి రాజేశం,స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీగా భీమారపు సంపత్,సీనియర్ ఈసీ మెంబర్స్ నారా అశోక్ రెడ్డి,బొట్ల లక్ష్మీనర్సయ్య లు ఎన్నికయ్యారు.వారికి తోటి అడ్వకేట్స్,ప్రజా ప్రతినిధులు, పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏప్రిల్ 2న యాదవ కార్పొరేషన్ ప్రమాణ స్వీకారం

### జాతీయ బి సి సంక్షేమ సంఘం

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం




**తిరుపతి, మార్చి 27 (నిఘా న్యూస్):** యాదవ కార్పొరేషన్‌కు తిరుపతి టిడిపి బిసి నాయకులు మాజీ తుడా చైర్మన్ జి నరసింహ యాదవ్ రాష్ట్ర చైర్మన్ గా ఏప్రిల్ 2వ తేదీన విజయవాడలో జరుగు ప్రమాణ స్వీకారం మహోత్సవానికి పార్టీ నాయకులు కార్యకర్తలు బీసీ కుల సంఘ నాయకులు భారీగా తరలిరావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. జగన్నాథం పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో తిరుపతి టిడిపి బీసీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏప్రిల్ రెండవ తేదీన ఉదయం 9 గంటలకు యాదవ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గా గొల్ల నరసింహ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవం కు బీసీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలిరావాలని రజక సంఘం, గాండ్ల సంఘం, యాదవ సంఘం,నాయి బ్రాహ్మణ సంఘం, మత్స్యకారుల సంఘం, వడ్డెర సంఘం, వన్నెకుల క్షత్రియ సంఘం, పట్టు శాలి సంఘం, శాలివాహన సంఘ నాయకులు హాజరు కావాలని బీసీ కార్పొరేషన్ లో రాష్ట్రంలో ఉన్నతమైన చైర్మన్ పదవిని మన తిరుపతి నాయకులు నరసింహ యాదవ్ కు రావడం మనకందరికీ ఆనందంగా ఉందని కనుక తిరుపతి జిల్లా నుంచి భారీగా తరలి వెళ్దామని పిలుపునిచ్చారు. తిరుపతి నుండి భారీగా బీసీ కుల సంఘ నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని టిడిపి నాయకులు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగన్నాథం పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో రజక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కరాటే చంద్ర, గాండ్ల సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు జగన్నాథం, తిరుపతిలో కుల సంఘాల నాయకులు వడ్డెర సంఘం నాయకులు బాలాజీ, కరాటే చంద్ర, అక్కినపల్లి లక్ష్మయ్య, ఆముదాల తులసీదాస్, శంకరయ్య, భక్తవత్సలం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సహకార సంఘం సర్వసభ్య సమావేశం

### సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి



**తాండూరు, మార్చి 27 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని నవాంద్గి ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం సర్వసభ్య సమావేశం నేడు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల 15 నిమిషాలకు నవాంద్గి సొసైటీ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొసైటీ పాలక మండలి సభ్యులు, మండల పరిధిలోని రైతులు సమావేశానికి సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రామకృష్ణ మృతికి మంత్రి రాంప్రసాద్ నివాళులు





**పలమనేరు, మార్చి 27 (నిఘా న్యూస్):** పుంగనూరు నియోజకవర్గంలోని చంద్ర మాకుల పల్లి పంచాయతీ క్రిష్ణపురం గ్రామంలో ఇటీవల వైకాపా నేతల దాడిలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త రామకృష్ణకు చిత్తూరు ఇన్ చార్జీ మంత్రి రాం ప్రసాద్ రెడ్డితో పాటు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు అమర్నాథ్ రెడ్డి, పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి,గురజాల జగన్మోహన్, మురళీమోహన్ లు నివాళులర్పించారు.ఆ మేరకు కృష్ణాపురం గ్రామంలో గురువారం జరిగిన దినకర్మ కార్యక్రమానికి వారు హాజరై రామకృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారి కుటుంబీకులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఇన్‌చార్జ్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రసంగించారు.ఈ సంతాప కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు సి.ఆర్. రాజన్, పుంగనూరు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ చల్లా బాబు, యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబులతో పాటు పలువురు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# సెర్ఫ్ సంస్థ లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

### రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్

**సిద్దిపేట, మార్చ్ 27 (నిఘా న్యూస్):** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి.దివ్యతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని,




గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హోటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా పౌరసరపరాల అధికారి తనూజ, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ ప్రవీణ్, జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

### మాజీ సర్పంచులను అరెస్టు చేసిన పోలీసులు




**ధర్మపురి, మార్చి 27 (నిఘా న్యూస్):** ధర్మారం మండలంలో వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లను ధర్మారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. మండలంలోని మాజీ సర్పంచులు హైదరాబాద్ ఛలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తారన్న ముందస్తు సమాచారంతో మాజీ సర్పంచ్‌లు సాగంటి కొండయ్య,కొమటిరెడ్డి బుచ్చిరెడ్డి,జనగామ అంజయ్య,గంధం నారాయణ, సాయికుమార్ లను తెల్లవారు జామున అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచులకు ఇచ్చే పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ముందస్తు అరెస్టు చేయడం అన్యాయం అన్నారు. గ్రామాలలో నిరంతరం శ్రమించి అభివృద్ధి చేశామని,గ్రామంలో మేము పెట్టిన పెట్టుబడులు విడుదల చేయక పోవడంతో ఆర్థికంగా నష్ట పోతున్నామని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

## ఉపాధి పనులు పరిశీలించిన పంచాయతీ కార్యదర్శి



**అశ్వారావుపేట, మార్చ్ 27 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండలంలోని కొత్త మామిల్లవారిగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి సబిత ఉపాధి హామీ పనులు పరిశీలించారు.గ్రామంలో అర్హులైన వారు ఉపాధి హామీ పనులకు హాజరు కావాలని,కొలతల ప్రకారం తవ్వకాలు చేపట్టాలని సూచించారు. ఉపాధి హామీ కూలీల హాజరు శాతాన్ని పరిశీలించి 100 శాతం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఏ బి.మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మహేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## విద్వేషకర వ్యాఖ్యలు చేసే..

### యూట్యూబ్ ఛానల్ లను నిషేధించాలి

### క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరూసలేము మత్తయ్య



**హైదరాబాద్, మార్చి 27 (నిఘా న్యూస్):** పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల అనుమానాస్పద మృతికి ప్రత్యక్ష కారకులైన హిందూ మతోన్మాదులను తక్షణమే అరెస్టు చేయాలని, హిందూ, క్రైస్తవ, ముస్లిం మత విశ్వాసాలపై వివాదాస్పద టివి చర్చలు జరిపే యూట్యూబ్ ఛానల్ యాంకర్లు, వాటిలో పాల్గొనే పలువురు మత ప్రబోధకులను తక్షణమే కౌన్సెలింగ్ నిర్వహించి కట్టడి చేయాలని క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జేరుషలేము మత్తయ్య డిమాండ్ చేశారు. రక్షణ చానల్ (క్రైస్తవ), శివశక్తి (హిందూ), షఫీ సూక్తి (ముస్లిం) మరి కొన్ని యూట్యూబ్ ఛానల్ లను నిషేధించాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్, సైబర్ క్రైమ్ పోలీసులు డిసిసి, తెలంగాణ డిజిపి, ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖలను క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరూసలేం మత్తయ్య డిమాండ్ చేశారు.

## ఉద్యోగుల పిఎఫ్ ఈఎస్ఐ సకాలంలో చెల్లించాలి

### వారధి సర్వసభ్ వారధి సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, మార్చ్ 27 (నిఘా న్యూస్):** వారధి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరి ప్రావిడెంట్ ఫండ్ ఈఎస్ఐ క్రమం సకాలంలో చెల్లించాలని సొసైటీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ వారధి సొసైటీ పదవ వార్షిక సర్వసభ్య సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జరిగింది. సొసైటీ చైర్ పర్సన్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో వారధి సొసైటీ 2015 లో ప్రారంభమైందని అన్నారు. ఇప్పటివరకు 85 వేల 129 మంది ఉపాధి, ఉచిత శిక్షణ కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని తెలిపారు. వారధి సొసైటీ ఆరు జిల్లాల పరిధిలో సేవలు అందిస్తోందని అన్నారు. సొసైటీలో ఉన్న ఉద్యోగులందరికీ సకాలంలో ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ చెల్లించాలని సూచించారు. 2 వేల 997 మంది ఈ సంస్థ ద్వారా ప్రత్యక్ష ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఈ ఏడాది 186 మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రజల అవసరాల కోసం వారధి చేస్తున్న సేవా కార్యక్రమాలు



అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు సంస్థ వార్షిక ఆదాయవ్యయాలను సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఓ శ్రీధర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు, సంస్థ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**భువనగిరి, మార్చి 27 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మంత్రి వర్గంలో అవకాశం కల్పిస్తున్నట్లు వస్తున్న ప్రచారం నేపథ్యంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అధ్వర్యంలో హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపినట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు తెలంగాణ ఏర్పాటు చేయడం కోసం ఆత్మబలి దానాలు చేసుకుంటున్న క్రమంలో సోనియా గాంధీని ఒప్పించి వెంటనే తెలంగాణను ప్రకటించేందుకు కృషి చేశారని ఆమె రుణం తీర్చుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిందని అన్నారు. అందులో భాగంగా మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి కల్పిస్తే ఆనాడు ఆయన చేసిన పోరాటాన్ని గుర్తించి న్యాయం చేసిన వాళ్ళు అవుతారని అందుకోసం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఆయన తెలిపారు. రాజగోపాల్ రెడ్డికి మంత్రిగా అవకాశం దక్కడంతో మునుగోడు నియోజకవర్గం తోపాటు



యాదాద్రి భువనగిరి జిల్లా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సుజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి యనగండ్ల సుధాకర్ మాజీ కోఫ్షన్ సభ్యులు సయ్యద్ ముల్తానిషా పాల్గొని ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులపై కలెక్టర్ సమీక్ష

**నారాయణపేట, మార్చ్ 27 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ఐదు కోట్ల నిధులతో జిల్లా కేంద్ర సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల నూతన కలెక్టరేట్ సముదాయం వెనక వైపు స్థలంలో జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. గురువారం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్



సంచిత్ గ్యాంగ్వర్ తో కలిసి కలెక్టర్ సమాఖ్య భవన నిర్మాణ పనులను పరిశీలించి, నిర్ణీత సమయంలోపు నిర్మాణ పనులను పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ మొగులప్ప, అడిషనల్ డిఆర్డిఏ అంజయ్య, పీ ఆర్ ఈఈ హీర్యా నాయక్, ఏ.ఈ ధర్మరాజు పాల్గొన్నారు.

## దినకర్ నగర్ కాలనీ

### సమస్యల పరిష్కారానికి హామీ

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



**అల్వాల్, మార్చి 27 (నిఘా న్యూస్):** దినకర్ నగర్ కాలనీలోని స్థానిక సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుం టానని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ సహకారంతో దినకర్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు గురువారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును కలిసి కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత లక్ష్మీకాంత్ రెడ్డి, దినకర్ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రావు, సెక్రటరీ సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ వీనస్ మేరీ, సభ్యులు వడివేలు,దేవ్ కుమార్, నాగ లక్ష్మి, కె.రాజేశ్వరి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయాలి

### మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కల్పించాలి



**బోనకల్, మార్చి 27 (నిఘా న్యూస్):** మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయాలని, మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ముష్టికుంట్ల గ్రామంలో ఏఐకేఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కర రావులతో కలిసి ఆయన కల్లాల్లో ఎండబోసిన మొక్కజొన్నలను పరిశీలించి రైతుల సమస్యలు తెలుసుకున్నారు. ఇప్పటికే మిరప పంటకు గిట్టుబాటు ధర రాక రైతులు ఆత్మహత్య చేసుకుటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సన్న వడ్లకు ఇప్పటికీ బోనస్ ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం చెందిందని విమర్శించారు. ఇప్పటికైనా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, చిరునోముల గ్రామ కన్వీనర్ గుంపుల జయరాజు, రైతులు బొడ్డుపల్లి రామారావు, రైతులు బొడ్డుపల్లి సత్యం, బాబురావు తదితరులున్నారు.

# స్వాతంత్ర్య పోరులో కమ్యూనిస్టులది కీలక పాత్ర

- లక్షలాది మంది పేదలకు భూములు పంచిన ఘన చరిత్ర
- బ్రిటీషర్లతో లాలూచీ పడ్డ ఆర్ ఎస్ ఎస్
- సీపీఐ సభలో రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ
- రాజ్యాంగ పరిరక్షణ కోరుతూ తిరుపతిలో భారీ ర్యాలీ

**తిరుపతి, మార్చి 27 (నిఘా న్యూస్):** స్వాతంత్ర్య పోరు మొదలుకొని భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేదలకు భూములు పంపిపెట్టడం వరకూ కమ్యూనిస్టులది ఘన చరిత్ర అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మార్చి23 తేదీన స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్ వర్ధంతి రోజు నుంచి మహనీయులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వరకు రాజ్యాంగంపై ప్రచార కార్యక్రమాలను జరపాలని నిర్ణయించారు. అందులో భాగంగానే తిరుపతిలో బైరాగి పట్టెడ రామానాయుడు స్కూల్ నుంచి సీపీఐ కార్యకర్త లు మతోన్మాద బీజేపీ విధానాలును వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీపీఐ కార్యాలయంలో చిన్నం పెంచలయ్య అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో సీపీఐ పాల్గొన్నదన్నారు. అదే కాకుండా తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని 4వేల మంది అశువులు బాసి,




లక్షల ఎకరాలు భూమిని పంచిన చరిత్ర సీపీఐదే అన్నారు. 1925లో ఏర్పడిన ఆర్ఎస్ఎస్, బ్రిటిష్ వారితో లాలూచీ పడి గాంధీని అవమాన పరుస్తూ మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఈ దేశ హోం మినిస్టర్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను కించపరచడం మంచిది కాదన్నారు. సీపీఐ జాతీయ కార్యవర్గం పిలుపు మేరకు దేశవ్యాప్తంగా మార్చి23 తేదీన స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్ వర్ధంతి రోజు నుంచి మహనీయులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజు వరకు రాజకీయ ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో 500 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు మాట్లాడుతూ మోడీ



అధికారంలోకి వచ్చాక దళితులు, ఆదివాసీలపై దాడులు పెరిగాయన్నారు. అణగారిన వర్గాలకు సిపిఐ అండగా ఉంటుందని అన్నారు.కేవలం దేవాలయాలు, మతాల చుట్టూ తిరుగుతూ రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. బిజెపి విధానాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చేగువేరా ఫోటో పెట్టుకుని సనాతన ధర్మం అని పవన్ కళ్యాణ్ చెప్పడం శోచనీయం అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు పోరాటానికి సిద్ధం కావాలని పిలునిచ్చారు. జిల్లా కార్యదర్శి పి.మురళి, నగర కార్యదర్శి జె.విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తి రవి, బండి చలపతి, ఉదయ్ కుమార్, ఎం.రామకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి,ఎండి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి రూరల్ ఎంపీపీగా చంద్ర మోహన్ రెడ్డి

### తిరుపతి రూరల్ లో వైసిపి విజయోత్సవ ర్యాలీ



**తిరుపతి, మార్చి 27 (నిఘా న్యూస్):** తిరుపతి రూరల్ మండలం మండల పరిషత్ అధ్యక్షుడిగా పేరూరు ఎంపీటీసీ చంద్రమోహన్ రెడ్డిని ఎంపీటీసీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం ఎన్నికల అధికారి రామచంద్ర రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఎన్నిక నిర్వహించారు. తిరుపతి రూరల్ మండలంలో మొత్తం 36 మంది ఎంపీటీసీలకు గాను 34 మంది వైయస్సార్సీపి కి చెందిన వారు. ఇద్దరు తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంపీటీసీలు ఉన్నారు. ఇందులో ఎంపీపీ ఎన్నికకు వైసీపీకి చెందిన 33 మంది సభ్యులు హాజరయ్యారు. వైసీపీకి చెందిన ఒక్క ఎంపీటీసీ, ఇద్దరు టిడిపి ఎంపీటీసీలు గైర్హాజరయ్యారుని ఎన్నికల అధికారి తెలిపారు. ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన మూలం చంద్రమోహన్ రెడ్డికి ఎంపీపీ నియామక పత్రాన్ని ఎన్నికల అధికారి రామచంద్ర అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. రూరల్ ఎంపీపీ ఎన్నిక నోటిఫికేషన్ రాగానే వైయస్సార్సీపి చంద్రగిరి నియోజకవర్గ ఇంచార్జ్ మోహిత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లు తమ ఎంపీటీసీలను కాపాడుకునేందుకు ఇతర రాష్ట్రాలకు క్యాంప్ రాజకీయాలు నిర్వహించారు. అలాగే తమ ఎంపీటీసీలు ఎక్కడ కిడ్నాప్ చేస్తారని భయంతో రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించి తమ ఎంపీటీసీలకు రక్షణ కల్పించాలని కోర్టు ఉత్తర్వులు తీసుకొచ్చారు. దీంతో తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తిరుపతి ఎయిర్పోర్ట్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ఎంపీటీసీ లకు రక్షణగా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎంపీపీఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎంపీడీవో కార్యాలయం ముందు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. తిరుపతి రూరల్ ఎంపీపీ ఎన్నికలకు తెలుగుదేశంపార్టీమెజారిటీలేనందునపాల్గొనలేదు.దీంతో వైయస్సార్సీపి ఎంపీపీ అభ్యర్థిమూలంచంద్రమోహన్ రెడ్డిఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 33 మంది ఎంపీటీసీలు ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎంపిక చేసినందుకు మూలం చంద్రమోహన్ రెడ్డి సభ్యులందరికీ, పార్టీ నాయకులకు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,మోహిత్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. తిరుపతి రూరల్ ఎంపీపీగా వైఎస్ఆర్ సీపీకి చెందిన మూలం చంద్రమోహన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో వైయస్సార్ సిపి నాయకులు విజయోత్సవ ర్యాలీని ఎంపీడీవో కార్యాలయం నుండి తుమ్మలగుంటలోని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇంటి వరకు నిర్వహించి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మోహిత్ రెడ్డి లకు ఎంపీపీగా ఎన్నికైన మూలం చంద్రమోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీలు మాధవరెడ్డి, యశోద, ఎంపీటీసీలు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎంపికైన మూలం చంద్రమోహన్ రెడ్డికి దుశ్శాలువతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు. వైయస్ఆర్సీపీ ఎంపీటీసీలకు తిరుపతి జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు, పోలీస్ ఉన్నతాధికారులు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినందుకు వైఎస్ఆర్సిపి నాయకులు, ఎంపీటీసీలు కృతజ్ఞతలు తెలిపారు.

## తప్పుల తడకగా ఎల్ ఆర్ ఎస్ వెబ్ సైట్

### 14 లక్షల భూమికి రూ.28 కోట్ల ఎల్ ఆర్ఎస్ చార్జీలు

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి వడ్డేపల్లి హనుమంతు




**సిద్దిపేట, మార్చి 27 (నిఘా న్యూస్):** ఒక బల్బ్ ఫ్యాన్ వాడితేనే వేలల్లో కరెంట్ బిల్లులు వచ్చిన సంఘటనలు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో చూశాం. అసలు బిజినెస్సే లేని వారికి కోట్లలో ట్యాక్స్ కట్టాలంటూ ఐటీ నుంచి నోటీసులు రావడమూ చూశాం. మరి 14 లక్షల విలువైన భూమి రిజిస్ట్రేషన్ కోసం రూ.28 కోట్లు కట్టమనడం ఎప్పుడైనా చూశారా. అయితే, మీరు ఎల్ఆర్ ఎస్ చేయించుకోవాల్సిందే. అవును ఎల్ఆర్ఎస్ పోర్టల్‌లో భూముల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనుకునే వారికి రకరకాల అనుభవాలు ఎదురవుతున్నాయి. భూమికి రిజిస్ట్రేషన్ లేక ఒక సమస్య అయితే, ఎల్ఆర్ఎస్ పోర్టల్‌లోని తప్పులు వినియోగదారులకు మరో తలనొప్పిగా మారాయి. ఇంతకీ ఏం జరిగింది. ఎల్ఆర్ఎస్ గురించి జనాలు ఎందుకు భయపడుతున్నారు. ఎల్ఆర్ఎస్ పోర్టల్‌పై వస్తున్న ఆరోపణలు, విమర్శలు ఏంటి, సవివరంగా వేలల్లో విద్యుత్ బిల్లులు, ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారుల నుంచి తప్పుడు నోటీసులు అంటే. ఆయా శాఖల్లోని అధికారుల నిర్లక్ష్యమని అంటుంటారు. కానీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎల్ఆర్ఎస్ విషయంలోనూ ఇదే రీతిన జరుగుతోంది. ఎల్ఆర్ఎస్ పేరుతో పేదలకు కొంత మొత్తంతోనే తమ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ... వాస్తవ పరిస్థితులు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. తాజాగా ఓ వ్యక్తికి 1300 గజాల స్థలం ఉంది. దాని వీలువ రిజిస్ట్రేషన్ శాఖ ప్రకారం అక్షరాల రూ. 14, 52, 000 లక్షలు ఉంది. కానీ, ఎల్ఆర్ఎస్ చేయించుకుందామని రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళితే అక్కడ ఆ బిల్లు, ఈ బిల్లు అంటూ ఏకంగా రూ. 28, 94, 48, 603 కోట్లకు పైగా ఛార్జీలు కట్టాలని చెబుతున్నారు. ఇది చూసి భూమిని యజమాని అవాక్కయ్యారు. ఇటీవల ఎల్ఆర్ఎస్‌ను రాష్ట్ర ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చింది. నోటరీ ల్యాండ్స్ గానీ, లే అవుట్‌లో ఉన్న భూములను రెగ్యులరైజ్ చేసుకొనే ఆవకాశాన్ని ప్రజలకు కల్పించింది. అది కూడా 25 శాతం తగ్గింపు ధరతో ఈ ఎల్ఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చిందీ ప్రభుత్వం. అయితే తెలంగాణలో భూములు మార్కెట్ విలువ రూ.లక్షల్లో ఉంటే.. ఈ ఎల్ఆర్ఎస్ వెబ్‌సైట్‌లో మాత్రం వాటి రిజిస్ట్రేషన్ ఛార్జీలను రూ. కోట్లలో చూపిస్తుంది. అది కూడా కొన్ని వందల రెట్లలో చూపిస్తుండడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. దీంతో ఎల్ఎస్ఆర్ వెబ్‌సైట్‌లో అంతా తప్పుల తడకగా ఉందనే విమర్శలు సైతం వెల్లువెత్తుతోన్నాయి. ఇక ఈ ఎల్ఆర్ఎస్ చేసుకోవడానికి ప్రభుత్వం 2025, మార్చి 31వ తేదీ వరకు గడువు ఇచ్చింది. అంటే మరో రెండు రోజులు మాత్రమే ఎల్ఆర్ఎస్‌కు ఛాన్స్ ఉంది. ఇలాంటి సమయంలో ఎల్ఆర్ఎస్ పోర్టల్‌లో తప్పులు రావడం, అది కూడా భారీ మిస్టేక్స్ అవడంతో వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ ధర లక్షల్లో ఉంటే వెబ్‌సైట్‌లో మాత్రం ఛార్జీల పేరుతో కోట్ల రూపాయిలు చూపిస్తుండడంతో భూములు రిజిస్ట్రేషన్ చేయించుకునే వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు గడువు ముగుస్తుండటం. మరోవైపు ఇలా తప్పుడు అమౌంట్ చూపించడంతో ఏం చేయాలో తెలియక వారు ఆందోళనకు గురవుతున్నారు. దీనిపై ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని, తప్పులను సరి చేయాలని ప్రజలు తరపున జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ కార్యదర్శి వడ్డేపల్లి హనుమంతు డిమాండ్ చేసారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెంచాలి

- సంగారెడ్డి జిల్లాలో మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్
- పంచాయతీరాజ్ కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్







**సంగారెడ్డి, మార్చ్ 27 (నిఘా న్యూస్):** రాష్టంలో సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు అన్నీ రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్యతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, డిఆర్డిఓ జ్యోతి తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, డి.ఈ.ఓ వెంకటేశ్వర్లు, అదనపు డిఆర్డిఓ జంగారెడ్డి, జి.జి.హెచ్.సూపరింటెండెంట్ అనిల్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది రోగుల పట్ల సానుభూతితో వ్యవహరించాలి

### ఎస్వీ వైద్య కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి, మార్చి 27 (నిఘా న్యూస్):** ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. గత ప్రభుత్వంలో పేరుకు పోయిన ఉద్యోగుల బకాయిలు దాదాపు 25 వేల కోట్లలో ఇప్పటికే కూటమి ప్రభుత్వం 7,230 కోట్లు చెల్లించిందని మిగిలిన బకాయిలను కూడా ఆర్థిక పరిస్థితి మెరుగుపడగానే చెల్లిస్తుందని ఆయన చెప్పారు. ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఏపి హంస అసోషియేషన్ కు ఎస్ వి వైద్య కళాశాల ఆవరణలో కేటాయించిన భవనాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు బుధవారం ఉదయం పరిశీలించారు. అలాగే భవన ఆవరణాన్ని ఆయన పరిశీలించారు.పాత భవనం కావడంతో మరమ్మత్తులు చేయాల్సి ఉందని ఏ.పి, ఎంఎస్.ఐ.డి.సి అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. 20 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేసనట్లు అధికారులు ఆయనకు వివరించారు. ఏపి హంస అసోషియేన్ ప్రతినిధులు తమకు ప్రత్యేకంగా కార్యాలయం కావాలని కోరడంతో తిరుపతి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి వారికి భవనాన్ని కేటాయింపు జరిగేలా చూసినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. మెడికల్ సిబ్బంది తమ చిన్న చిన్న అవసరాలు తీర్చుకోవడానికే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే సిబ్బందికి ఈ భవనం ఎంతో ఉపయోగంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. ప్రభుత్వ నిధులే కాకుండా దాతల నుంచి విరాళాలు సేకరించి త్వరగా మరమ్మత్తులు పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపి హంస ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు రాజ,సెక్రటరీ టాటా బాయి, కోశాధికారి ఇమ్రాన్, తిరుపతి సిటీ అధ్యక్షులు సురేంద్ర, సెక్రెటరీ ముని రాజా, ట్రెజరర్ శాంతకుమార్, కార్యవర్గ సభ్యులు,ఎన్డీఏ నాయకులు మహేష్ యాదవ్, రాజా రెడ్డి, హెచ్ డి ఎస్ సభ్యులు బండ్ల లక్ష్మీపతి, కెఎంకె లోకేష్, ఆర్కాట్ కృష్ణప్రసాద్, ఆముదాల వెంకటేష్, జానకిరామి రెడ్డి, ఉదయ్,ఆళ్వార్ మురళీ, శ్యామలాదేవి, ఏపీ ఎం ఎస్ ఐ డి సి.రమణ,డి.ఈ, మరియు ఎస్ వి వైద్య కళాశాల పి ఆర్ ఓ వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### శేరిలింగంపల్లి సమస్యలపై..

## అసెంబ్లీలో ప్రసంగించిన ఎమ్మెల్యే ఆరికపూడి



**శేరిలింగంపల్లి, మార్చ్ 27 (నిఘా న్యూస్):** ఈ సందర్భంగా పి ఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం దేశంలోనే పెద్ద నియోజకవర్గం అని ,అత్యధిక ప్రజానీకం నివసిస్తున్న ప్రాంతం అని ,ముంబాయి జాతీయ రహదరికి ఇరువైపులా ఉన్న భాగం ఒక వైపు రోడ్లు పూర్తి స్థాయిలో అయినవని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గచ్చిబౌలి ప్రాంతంలో రూ. 1,650 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగినది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ముంబాయి జాతీయ రహదారికి మరో వైపు గల రోడ్ల కు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని కోరడం జరిగినది. ఉష ముళ్ళపూడి రోడ్డు విస్తరణ పనులు, జే ఎన్ టి యు నుండి ప్రగతి నగర్ వరకు రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ నిర్మాణం ,నిజపేట్ రోడ్డు, గంగారాం హనుమాన్ దేవాలయం నుండి అపర్ణ అపార్టుమెంట్ వరకు నిర్మిచే లింక్ రోడ్డు వంటి రోడ్లను అభివృద్ధి చేయాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా చేసే పారిశుధ్య కార్మికుల సంక్షేమం మరియు వారి సమస్యలను పరిష్కరించాలని, 30 - 40 సంవత్సరాలుగా పారిశుద్ధ్య కార్మికుల సమస్య తీవ్రంగా ఉంది అని ఒక సర్కిల్ లో 550 మంది కార్మికులు ఉంటే 200 నుండి 250 మాత్రమే పనిచేస్తున్నారు అని, అన్ని ప్రాంతాలు విస్తరించి ఉన్నాయి. శేరిలింగంపల్లి, చందానగర్, కూకట్పల్లి సర్కిల్ లలో ఎక్కడ 50 శాతం మించి పనిచేస్తలేరు అని వివరించారు. వీధి దీపాలు పాడావుతే బాగు చేసే విధానం లేకుండ పోయింది అని, బాగు చేసే వ్యవస్థను ఏర్పాటు చేసి విధి దీపాల వ్యవస్థను మెరుగుపర్చాలని విజ్ఞప్తి చేశారు. అన్ని ప్రాంతాలు చీకటి మయం అయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వీధి దీపాల వ్యవస్థను మెరుగుపర్చాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడిన వివిధ అంశాలను నోట్ చేసుకున్నాం అని మంత్రి సితక్క తెలియచేశారు.

## మానవ తప్పిదంతోనే పెరుగుతున్న సైబర్ నేరాలు

### సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి



**పెబ్బేరు, మార్చి 27 (నిఘా న్యూస్):** సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే, డయల్ - 100 పై అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే, వెంటనే డయల్ - 100 కు కాల్ చేయాలని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో,గురువారం రాత్రి మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులమని రుణమాఫీ వస్తుందని కరెంట్ బిల్లు కట్టాలని, కేవైసీ అప్డేట్ చేయాలని, విదేశాలలో మీ పిల్లలు ఉంటే వారి పేరు చెప్పి అక్కడ నేరం చేశారని చెప్పి మోసం కాల్ చేస్తారు. మీకు తెలియని లింకులు పంపిస్తే ఓపెన్ చేయవద్దు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, పిల్లల ప్రవర్తనలో ఏమైనా మార్పులు ఉన్నాయా, ఇంటికి ఏమైనా ఆన్లైన్ ద్వారా పార్సల్స్ వస్తున్నాయా ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు ఉంటే ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని తెలిపారు. యువతకు గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అట్టి వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ , షీ టీమ్స్ జరుగుతున్న సైబర్ నేరాలగురించిఅవగాహనకల్పించారు. ఈకార్యక్రమంలో ఎ.ఎస్.ఐ.జయరాములు, మాజీ ఉపసర్పంచ్ పులేందర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,గ్రామ నాయకులు శంకర్ రెడ్డి,కేశవరెడ్డి, సాయిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కావలి చిన్నోడు, బాపనపల్లి రమేష్,దాది రాముడు,దాది శేఖర్,ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు బెర్కి లక్ష్మణ్, గొడుగు పెద్ద ఎల్లస్వామి,రాంపోగు ఆంజనేయులు,బండమీది లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## ఏఈవో నిర్లక్ష్యంతోనే రైతు భరోసా రాలె..!

### తడ్కల్ క్లస్టర్ పరిధిలోని చాప్తా(కే) గ్రామానికి చెందిన మెత్రి హుల్ గొండ



**కంగ్టి, మార్చి 27 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన రైతు భరోసా రైతులకు అందని ద్రాక్షల మిగిలిపోతుంది. సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ క్లస్టర్ పరిధిలోని చాప్తా(కే)గ్రామానికి చెందిన మెత్రి హుల్ గొండకు గ్రామ శివారులో 3.39ఎకరాల భూమి ఉంది.ప్రభుత్వం మంజూరు చేసిన మొదటి సరి రైతు బంధు,సోమవారం రైతులకు విడుదల చేసిన రైతు భరోసా కింద నిధులు రైతు అకౌంట్ లో జమ కాలేదు.సంబంధిత ఏఈవో హన్మాండ్లు నిర్లక్ష్యంతోనే తనకు రైతు భరోసా నిధులు రాలేదని ఆయన అన్నారు.దింతో మండల వ్యవసాయధికారికి సంప్రదించగా తడ్కల్ క్లస్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఏఈవో హన్మాండ్లు నిర్లక్ష్యంతోనే డీటెయిల్స్ ఆన్ లైన్ లో నమోదు చేయకపోవడంతోనే రైతు అకౌంట్ లో భరోసా నిధులు జమ కాలేదని స్పష్టంగా తెలుస్తుందని అయన పేర్కొన్నారు. డ్యూటీ చేయకుండా గ్రామాల్లో రాజకీయ నాయకుల వద్ద రాజకీయ ముచ్చట్లు తప్ప రైతుల సమస్యలు పట్టించుకోదని రైతు పేర్కొన్నారు.సంబంధిత జిల్లా వ్యవసాయధికారులు వెంటనే రైతుకు రైతు భరోసా వచ్చేలా చూడాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన హన్మాండ్లుపై చర్యలు తీసుకోవాలని రైతు వేడుకొన్నాడు.

## రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బాగం ఎన్నిక

### రైతాంగ సమస్యల పరిష్కారమే లక్ష్యం



**ఖమ్మం, మార్చి 27 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులుగా తిరిగి బాగం హేమంతరావు ఎన్నికయ్యారు.నిజామాబాద్ లో ఈనెల 25, 26, 27 తేదీల్లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో హేమంతరావును తిరిగి రెండవ సారి రాష్ట్ర అధ్యక్షునిగా మహాసభ ఎన్నుకుంది. నేలకొండపల్లి మండలం ముటాపురం గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన హేమంతరావు విద్యార్థి,యువజన ఉద్యమాలలో చురుకైన పాత్ర నిర్వహించారు. విద్యార్థి సంఘం (ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షునిగా, కార్యదర్శిగా, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా పని చేసిన హేమంతరావు సుదీర్ఘ కాలం సిపిఐ ఉమ్మడిజిల్లా కార్యదర్శిగా అవశేష ఖమ్మంజిల్లా కార్యదర్శిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా, జాతీయ సమితి సభ్యులుగా పనిచేస్తున్నారు. రైతాంగ సమస్యలపై ప్రత్యేకించి వ్యవసాయ రంగంపై పూర్తి అవగాహన కలిగిన హేమంతరావు రైతు సంఘం అధ్యక్షునిగా ఎన్నిక కావడం అభినందనీయం. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పక్షాన రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామన్నారు. మోడీ పాలనలో వ్యవసాయ రంగం వివక్షకు గురైందని రైతాంగ ఉద్యమాలను అణిచివేసేందుకు తప్ప సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం లేదని ఆయన ఆరోపించారు. వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర ప్రకటించడంతో పాటు గిట్టుబాటు ధర కోసం వ్యవసాయోత్పత్తులకు మార్కెటింగ్ కల్పన కోసం వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నేతృత్వంలో పోరాడతామని హేమంతరావు తెలిపారు. ఖమ్మంజిల్లా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు దొండపాటి రమేష్ మిడికంటి వెంకట రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నిక పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## కొండాపూర్ డివిజన్ లో ఇఫ్తార్ విందు

### హాజరైన ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి, మార్చ్ 27 (నిఘా న్యూస్):** పవిత్ర రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ ఏ బ్లాక్ కాలనీ లో సీనియర్ నాయకులు చాంద్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్-ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లి విరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన “గంగా జమునా తెహజీబ్” మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని అభిలషించారు. రంజాన్ మాసం ఉపవాసంతో మంచి తనం, సంస్కారం అలవడుతుందని, మతసామరస్యానికి ప్రతీక, అందరూ కల్సి ఉండాలని, అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని, ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## పంటలు బాగా పండాలని పెద్దయ్య దేవునికి మొక్కులు



**ధర్మపురి, మార్చి 27 (నిఘా న్యూస్):** ధర్మారం మండలంలో రైతులు పండించే పంటలు బాగా పండాలని పెద్దపల్లి జిల్లాలోని పెద్దయ్య దేవునికి బొట్లవనపర్తి గ్రామ పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొట్ల వనపర్తి గ్రామ మాజీ సర్పంచ్ రెడపాక ప్రమీల శ్రీనివాస్, వన రక్షణ సమితి మాజీ చైర్మన్ దానవేని భూమయ్య, మాజీ కో ఆప్షన్ నెంబర్ బోట్ల శేఖర్, దారవెని కుమార్ పాల్గొన్నారు.

## ఏపీలో తొలి బిజెపి ఎంపీపీగా ఎన్నికైన సుమ



**బిక్కవోలు, మార్చి 27 (నిఘా న్యూస్):** బిక్కవోలు మండలం బిక్కవోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షుల ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలలో మండల అధ్యక్షురాలుగా బిజెపి నాయకురాలు తోసిపూడి ఎంపీటీసీ సుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎంపీడీవో శ్రీనివాస్ తెలియజేశారు. అనంతరం నూతనంగా నియమింపబడ్డ సుమకు స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అభినందనలు తెలియజేశారు ఇదిలా ఉండగా గతంలో వైకాపా ఆదిపత్యంతో ఎంపీపీగా ఉన్న ఆమె శాసనసభ ఎన్నికల అనంతరం రాజీనామా చేయడం జరిగిన విషయం విదితమే. అనంతరం 9నెలల వరకు వైకాపా ప్రభుత్వం ఇంచార్జ్ ఎంపీపీతో కాలం వెళ్లబుచ్చుతుండగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు నూతన అధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉండగా బిజెపి ఎంపీటీసీ తేతలి సుమని ఏకగ్రీవంగా బిక్కవోలు మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలిగా ఎన్నుకోవడం జరిగిందని దీనికి సహకరించిన కూటమి నేతలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.


## కరీంనగర్ బార్ అసోసియేషన్‌లో నామినేషన్ల పర్వం



**కరీంనగర్, మార్చి 27 (నిఘా న్యూస్):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో అతి పెద్దదైనా కరీంనగర్ బార్ అసోసియేషన్ 2025-2026 సంవత్సరానికి జరగనున్న ఎన్నికలలో భాగంగా బుధవారం న్యాయవాదుల నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. కరీంనగర్ బార్ అసోసియేషన్ హాల్‌లో ఎన్నికల అధికారి కాసుగంటి మాధవ రావు వివిధ పోస్ట్ లకు న్యాయవాదుల నుండి నామినేషన్ లను స్వీకరించారు. అందులో భాగంగా గురువారం వైస్ ప్రెసిడెంటు పదవికి గాను కొత్త ప్రకాశ్ నామినేషన్ దాఖలు చేశారు. అతని వెంట సీనియర్ న్యాయవాదులు జి.విలాస్ రావు, సుధగోని జనార్ధన్ గౌడ్, తోటపెల్లి హరి ప్రసాద్ రావు, కొత్త నర్సింహా రెడ్డి, సుధీర్ కుమార్, కొత్తకొండ పర్శరామ్, ముని వేణుగోపాల్, శ్రీనివాస్ రావు, బి వేణు, కృష్ణ, పి.శ్రీదర్, శ్రీకాంత్, బి.రమేశ్ తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం నామినేషన్ స్వీకరణ కు అఖరు రోజు అని ఎన్నికల అధికారి మాధవ రావు తెలిపారు.

## సర్వర్ సతాయింపుతో దరఖాస్తుదారులు ఇబ్బందులు

### రాజీవ్ యువ వికాసం దరఖాస్తు తేదీని పొడిగించాలి




**మద్దూర్, మార్చి 27 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నా సంక్షేమ పథకాలలో భాగంగా రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు చేసుకోవడంలో సర్వర్ రాక దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారు. వివరాలకు వెళితే మద్దూర్ పట్టణంలో రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా కులం, ఆదాయం, ధ్రువీకరణ పత్రాలు గురువారం సర్వర్ రాకపోవడంతో, సకాలంలో వెబ్సైట్ ఓపెన్ కాక అప్రూవ్ కావడం లేదని దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా ఏప్రిల్ 05 చివరి తేది దగ్గర లో ఉండడంతో దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలకు సమాధానాలు చెప్పలేక సిబ్బంది మరియు మీసేవ నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సర్వర్ సమస్యను వెంటనే పరిష్కరించాలని లేదంటే దరఖాస్తు తేదిని పొడిగించాలని ప్రజలు కోరుతున్నారు. ఇట్టి విషయంపై తాసిల్దార్ మహేష్ కుమార్ గౌడ్ ను వివరణ కోరగా జిల్లావ్యాప్తంగా సర్వర్ స్లో గా వస్తుందని అన్నారు. దరఖాస్తుదారులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు.

## రుద్రవెల్లి-జూలూరు మధ్య...

# అర్ధాంతరంగా ఆగిన మూసి బ్రిడ్జి పనులు

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

**బీబీనగర్, మార్చ్ 27 (నిఘా న్యూస్):** రుద్రవెల్లి-జూలూరు మధ్యన అర్ధాంతరంగా ఆగిపోయిన మూసి బ్రిడ్జి పనులకు జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిధులు మంజూరు చేసి వెంటనే పనులు పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా రుద్రవెల్లి - జూలూరు మధ్యన అర్ధాంతరంగా ఆగిపోయిన బ్రిడ్జి పనుల వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ఏడు, ఎనిమిది సంవత్సరాల క్రితం మొదటిసారి టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ సమయంలో బీబీనగర్ నుండి పోచంపల్లి వరకు వెళ్లే ప్రధాన రహదారిని వెడల్పు చేసే పనిలో భాగంగా రుద్రవెల్లి - జూలూరు మధ్యన మూసీ నదిపై బ్రిడ్జి నిర్మాణానికి శంఖుస్థాపన జరిపి కొన్ని పిల్లర్స్ వరకు మాత్రమే పనులు చేసి అర్ధాంతరంగా పనులు ఆపేశారని అన్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు మూసీ ప్రవాహం ఎక్కువైన సందర్భంలో ప్రస్తుతం ఉన్నలో-లెవెల్ బ్రిడ్జి పై మూసీ నీళ్లు ధాటిగా వెళ్లడంతో బీబీనగర్ నుండి పోచంపల్లి వెళ్లేటువంటి ప్రయాణికులు తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్నారని, రాకపోకలు పూర్తిగా బంద్ కావడంతో పది, పదిహేను కిలోమీటర్లు చుట్టూ తిరిగి గమ్యస్థానాలకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిపోయినా నేటికీ బ్రిడ్జి పనులను పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తగినన్ని నిధులు మంజూరు చేసి సత్వరమే బ్రిడ్జి పనులను




పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ ఉమర్, మండల కమిటీ సభ్యులు మేకల బాబు, నాయకులు సిలువేరు రమేష్, మేకల వెంకటేశం, మన్నె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ ఎస్బిఐలో... ఓ వ్యక్తి ఖాతా నుండి

# ఎనిమిది లక్షలు గోల్ మాల్..!



**మోత్కూరు, మార్చి 27(నిఘా న్యూస్):** మోత్కూర్ పట్టణానికి చెందిన కనుగు నరేష్ తన ఎస్బిఐ బ్యాంక్ ఖాతాలో వున్నా రూ.8లక్షలు తీసుకోవడానికి మంగళవారం వెళ్లగా, బ్యాంక్‌లో ఖాతా ప్రాసెస్‌లో ఉండగానే తన ఖాతా నుంచి ఒక వ్యక్తికి రూ.4లక్షలు, మరో సారి రూ.4 లక్షలు ఎస్బిఐ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ రిలేషన్ అయిన ఆ వ్యక్తికి ట్రాన్స్ ఫర్ చేయడంతో అక్కడే ఉన్న కనుగు నరేష్ కంగుతిన్నాడంతో ఈ విషయము ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే కనుగు నరేష్ గతములో ఓ వ్యక్తి దగ్గర రూ.2.5 లక్షలు అప్పు తీసుకొని ఆ వ్యక్తికి రెండు చెక్కులు ఇవ్వడం జరిగింది.అప్పు ఇచ్చిన వ్యక్తికే 2 తులాల బంగారం,మహిళా సంఘం డబ్బులు రూ.1.3 లక్షలు కూడా ఇవ్వడం జరిగింది.ఆ అప్పులో రూ.1.5 లక్షలు చెల్లించగా,మిగిలిన పైసలకు రూ.3 లక్షలు వడ్డీ వేశాడు.నరేష్ వ్యాపార నిమిత్తం ఇంటి లోన్ రూ.8 లక్షలు తీసుకోగా,లోను డబ్బులు బ్యాంక్ లో జమ కాగా ఆ డబ్బులను డ్రా చేయడానికి బ్యాంకుకు వెళ్ళగా,అంతలోనే రూ.8 లక్షలు వేరే వ్యక్తికి ట్రాన్స్ ఫర్ అవ్వడం జరిగింది. ఈ విషయమై బ్యాంకు మేనేజర్ ని వివరణ అడగగా మీరు చెక్కులు ఇచ్చిన వ్యక్తికీ డబ్బులు ట్రాన్స్ ఫర్ అయినట్టు తెలిపారు.అప్పు తీసుకున్న వ్యక్తి రూ.2.50 లక్షలకు రూ.11 లక్షలు వడ్డీ కింద జమ కట్టించారు. కనుగు నరేష్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ ను నిలదీయగా నా ప్రమేయం లేకుండా అలా ఎలా ట్రాన్స్ ఫర్ చేస్తారని అడగగా మీరు ఏమి చేసుకుంటారో చేసుకోమని అనడంతో బ్యాంక్ లో కొంతసేపు వాదనలు జరిగాయి. అంతలో బ్యాంకు మేనేజర్ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు వచ్చి పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకుని మీ సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పుకొచ్చారని తెలిపారు. బాధితులు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎస్బిఐ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ తనకు తెలవకుండా వేరే వాళ్లకు డబ్బులు ట్రాన్స్ ఫర్ చేశారని బాధితుడు ఫిర్యాదు చేయడంతో కంగుతున్న సదరు ఫీల్డ్ ఆఫీసర్ డబ్బులు ట్రాన్స్ ఫర్ చేసిన తన బాబాయికి ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో మళ్లీ అదే బ్యాంకుకు వచ్చి తనకు రావలసిన డబ్బులు తీసుకుని బాధితులకు రూ.2 లక్షలు ముట్ట చెప్పారని తెలిపారు.

## దోమలను పెంచి పోషిస్తున్న జిహెచ్ఎంసి

- తులసీరామ్ నగర్ లంక బస్తీలో తీవ్రమైన దోమల బెడద
- దోమ కాటుకు విష జ్వరాల బారిన పడుతున్న ప్రజలు
- దోమల నివారణకు చర్యలు శూన్యం



**అంబర్‌పేట, మార్చ్ 27(నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ తులసీరామ్ నగర్ (లంక) బస్తీలో తీవ్రమైన దోమల బెడద ఇక్కడి ప్రజలను పట్టిపీడిస్తుంది. మూసీ నదిని ఆనుకొని ఈ మురికివాడ బస్తీలో గత కొద్ది రోజులుగా దోమలు విపరీతంగా పెరిగి పోయాయి. దోమల బెడదతో ఇక్కడ నివసించే ప్రజలకు రాత్రులు నిద్రలు కరువవుతున్నాయి.పొద్దంతా పని చేసుకుని ఇంటికి వచ్చే పేద ప్రజలకు దోమల కారణంగా కంటిమీద కునుకు ఉండడం లేదు. దోమ కాటు వల్ల బస్తీకి చెందిన పలువురు విష జ్వరాల బారినపడి ఆసుపత్రుల పాలయ్యారు. ఇక్కడ ప్రజలకు రాత్రంతా నిద్ర లేక పోవడంతో ఆరోగ్య సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. చిన్నపిల్లలకు మలేరియా వంటి వ్యాధుల బారిన పడి తల్లడిల్లి పోతున్నారు. బస్తీనీ అనుకొని మూసీ పరివాహక ప్రాంతాల్లో నాచు, గుర్రపు డెక్క విపరీతంగా పెరిగిపోయింది. అదేవిధంగా పరిసరాలన్నీ చెత్తాచెదారం నిండిపోవడంతో డీసిల్టింగ్ లేక దోమలు విపరీతంగా పెరిగిపోయాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూసీ పరిసరాల్లో నాచు, గుర్రపు డెక్క ఆకును ఎంటమాలజీ విభాగం సిబ్బంది ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో, జిహెచ్ఎంసి వారు చెత్తాచెదారాన్ని తరలించక పోవడంతో అక్కడ దోమలు వృద్ధి చెంది తమ పాలిట శాపంగా మారాయని వారంటున్నారు. ఎంటమాలజీ విభాగం సిబ్బంది అడపాదడప( నెలకు ఒకసారి మాత్రమే) బస్తీలో ఫాగింగ్ చేస్తున్నారని దీనివల్ల దోమల బెడద యధావిధిగా ఉంటుందని బస్తీ వాసులంటున్నారు. కేవలం హ్యాండ్ మిషన్లతోనే నెలకు ఒకసారి బస్తీలో ఫాగింగ్ చేస్తున్నారని, మోటర్ల ద్వారా ఫాగింగ్ చేయడం లేదన్నారు. ఈ విషయమై ఎంటమాలజీ విభాగం అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వారు పట్టించుకోవడంలేదని బస్తీ వాసులు మండిపడుతున్నారు. బస్తీలో దోమల బెడద తీవ్రంగా ఉండి ప్రజలు రోగాల బారిన పడుతున్న మలేరియా విభాగం అధికారులు సిబ్బంది ఇలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు.గత రెండు సంవత్సరాల నుండి మలేరియా డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంది బస్తీకి రావడం లేదని వారంటున్నారు. గతంలో మలేరియా విభాగం సిబ్బంది బస్తీని సందర్శించి జ్వరాల బారిన పడిన ప్రజల రక్తా నమూనాలు సేకరించే వారిని, ఇప్పుడు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి, వెంటమాలోజీ విభాగం ఉన్నతాధికారులు స్పందించి బస్తీలు దోమల నివారణకు పూర్తిస్థాయి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## దమ్మాయిగూడలో ప్రభుత్వ ఆదాయానికి గండి

### జీవులు నింపుకుంటున్న అధికారులు

### దమ్మాయిగూడలో అక్రమ నిర్మాణాల జోరు



**దమ్మాయిగూడ, మార్చి 27 (నిఘా న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి, అధికారులు ఎల్ఆర్ఎస్ పనిలో ఉంటే అక్రమ నిర్మాణ నిర్మాణదారులు అక్రమ కట్టడాలు యదేచ్చగా కొనసాగుతుండడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి. వివరాల్లోకి వెళితే దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో చీరాల సమీపంలో అక్రమంగా గెస్ట్ హౌస్ నిర్మాణం కొనసాగిస్తున్నారు. చీరాలలో కొత్తగా ఏర్పాటు అవుతున్న కాలనీ వద్ద అక్రమ నిర్మాణం చేస్తూ మేము కమీషనర్ వద్ద అనుమతులు తీసుకున్నామని బుకాయిస్తున్నారు. అధికారులు ఎల్ఆర్ఎస్ పనిలో నిమ్మగ్నమై ఉండడంతో భవన నిర్మాణదారులకు అవకాశం వచ్చిందని 15 నుంచి నెల రోజులపాటు అధికారులు అదే పనిలో నిమగ్నమై ఉంటారని అదను చూసుకొని యదేచ్చగా అక్రమ నిర్మాణాలు పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నారు. ఈ నిర్మాణాలకు అధికారులకు ముడుపులు ముట్టాయి అన్న అనుమానం వస్తుందని, స్థానికులు ఆరోపించారు. రోజు రోజుకు అక్రమ నిర్మాణాలు పెరుగుతుండడం అధికారులకు సవాలుగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ఆర్ఎస్ పనిలో అధికారుల బిజీ సమయంలో అక్రమ నిర్మాణాలు జరిగిన వాటి పై చర్యలు తీసుకుంటారా లేక వదిలేస్తారా అన్న విషయంపై అధికారుల పనితీరు తెలుస్తుందని స్థానికులు అంటున్నారు. అక్రమ నిర్మాణాలు అంతంత మాత్రం చేస్తున్న సందర్భంలో అదను చూసుకొని అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని స్థానిక వ్యక్తులు అంటున్నారు. ప్రభుత్వానికి రావలసిన ఆదాయం రోజురోజుకు తగ్గుతుందని అధికారుల ఆదాయం రోజు రోజుకు పెరుగుతుందని ప్రజా పాలన చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వంకు అధికారులు సహకరించడం లేదని ప్రభుత్వంకు తగినంత ఆదాయం రాక ఇబ్బంది పడుతున్న తరుణంలో హెచ్చరికలు ఎన్ని చేసినా అధికారులు పెడచెవిన పెడుతూ, అక్రమ నిర్మాణ దారులను ప్రోత్సహిస్తున్నారు అనడంలో సందేహం లేదని రోజు రోజుకు ప్రభుత్వం ఆదాయం తగ్గుతుండడంతో అధికారులకు సకాలంలో జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్న ప్రభుత్వానికి అధికారులు సహకరించడం లేదని, అక్రమ నిర్మాణాలు చూస్తేనే అర్థమవుతుందని స్థానికులు ఆరోపించారు. ఇలాంటి అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ చేయాలి


### సీబీఐ విచారణకు డిమాండ్ చేసిన తిరుపతి పాస్టర్స్





**తిరుపతి, మార్చి 27(నిఘా న్యూస్):** తిరుపతి జీవకోన షెకినా చర్చి నందు తిరుపతి పాస్టర్స్ ఫెలోషిప్ వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మాట్లాడుతూ ఆంధ్రా తెలంగాణా రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన క్రైస్తవ సువార్తికుడు ప్రవీణ్ పగడాల గత 25 వ తేది తన బైక్ మీద రాజమండ్రి నుండి వెళుతూ దివాన్ చెరువు దగ్గర ప్రమాదం సంభవించి మరణించారన్న సంగతి విన్న క్రైస్తవ సమాజం తీవ్ర నిరాశకు గురియై శోక సంద్రంలో మునిగిపోయారు. పేదలకు తమ సొంత ఖర్చులుతో సహాయం చేస్తు, అనేక మంది అనాధులకు తన ఇంటిలోనే ఆశ్రయం కల్పించారు. అయితే ఆయన మరణించిన విధానం చూడగా అది ప్రమాదం కాదు హత్య జరిగి ఉండవచ్చునని అక్కడ ఆక్సిడెంట్ జరిగిన స్థలాన్ని పరిశీలించగా అనుమానం వ్యక్తమైంది. క్రైస్తవ సమాజమంతా ఎలుగెత్తి నిరసన చేయగా పోలీసులు అనుమానాస్పద మరణముగా కేసు నమోదు చేసుకొని క్రైస్తవ నాయకుల సమక్షంలో పోస్ట్ మార్టం చేసారు. పోస్ట్ మార్టం అయిన తరువాత ఎస్పీ,హోం మంత్రి, ముఖ్య మంత్రి అనుమానాస్పద మృతిగా పరిగణిస్తూ డిపార్ట్మెంట్ కమిటీ వేసి విచారణ చేసి న్యాయం చేస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగింది. అయితే తిరుపతి పాస్టర్స్ ఫెలోషిప్ డిమాండ్ చేస్తు ఏదో విచారణ మాటలతో పరిమితం కాకుండా నిజం నిగ్గుతేల్చి క్రైస్తవ సమాజానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సెక్రటరీ జైపాల్ మాట్లాడుతూ క్రైస్తవ సమాజం మంచి వ్యక్తిని కోల్పోయామని బాధను వ్యక్తం చేసారు. బీఎస్పీ పార్టీ నాయకులు వెంకట్ ప్రవీణ్ పగడాల మృతిపై సందేహాలు ఉన్నాయని సీబీఐ విచారణ జరిపించాలని కోరారు. విలేకరుల సమావేశంలో పాస్టర్.సగేయు, అజరయ్య,దిలీప్ కుమార్, పీటర్, పీరారెడ్డి, జెర్నియా, తిమోతి దేవర్ జాన్ పాల్గొన్నారు.

# సెర్ఫ్ సంస్థ లక్ష్యాలను సాధించాలి

### రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్





**శామీర్‌పేట, మార్చి 27 (నిఘా న్యూస్):** సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదిటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్యతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గౌతం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డిలతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్‌లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సాంబశివరావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సుగుణబాయి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి చంద్రకళ, డి.ఈ.ఓ. విజయ కుమారి, ఎల్డిఎం శివప్రసాద్, మెప్మా పిడి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com